
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
మంగళవారం 22 జులై 2025 పేజీలు 8



# క్యాంపు కార్యాలయంలో కోవర్టులు

• అప్రమత్తం కాకపోతే అంతే సంగతులు

పగటిపూట పనుల కోసం క్యాంపు కార్యల యంవద్ద, రాత్రివేళ సమాచార విశ్లేషణ ప్రత్య ర్థికి చేరవేత, ప్రధానపోటీ దారులతో కలయి కలు, ఇరుపక్షాలతో కలివిడిగా ఉండటం తమ పనులతోపాటు ప్రతిపక్ష పార్టీ కార్యకర్తల అవసరాలు పనులు చక్కబెట్టడంలో కొందరు ద్విపాత్రాభినయం. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కొనసాగుతున్న హైటెక్ పొలిటికల్ గేమ్

**– నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్**



***ద్విపాత్ర దారులదే హవా?***

గత పాలకుల వద్ద ఆస్థాన కార్యకర్తలుగా ఉండి పలు ఆరోపణలు ఎదుర్కున్న వారు క్రమంగా నేటి క్యాంపు కార్యాలయంలోకి చొచ్చుకు వస్తున్నారన్న వార్తలు పార్టీ వర్గాల్లో ఆందోళన కల్గిస్తున్నాయి. గతంలో స్వంత ప్రయోజనాలేగాక పైరవీ కారులు గా ఉన్న వారు పార్టీ ఓటమి చెందగానే తిరిగి తమ పూర్వవైభవం కాపాడుకునేందుకు తమ పనులు చక్కదిద్దుకునేందుకు క్యాంపు కార్యాలయం బాట పట్టారన్న ఆరోపణలున్నాయి. ఇదేగాక ఓటమిపాలయిన నేతకు ఆర్థికంగా, హార్థికంగా వెన్ను దన్నుగా ఉండిన కొందరు ప్రభుత్వం మారగానే తమ పనులు చక్క దిద్దుకునేందుకు మాజీనేత వద్దకు వెల్లడం ఆయన పరపతి నడవక పోవడంతో పాటు ఆయన రాజకీయ భవిష్యత్తు అడుగులు సైతం ఊగిసలాటలో ఉండటంతో తిరిగి ఎన్నికల వేళ వరకు ఎవరిదారి వారు చూసుకోవాలన్న ఆలోచనతో మాజీ నేత వద్ద అనుమతి తీసుకుని క్యాంపు కార్యాయం బాట పట్టినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

● ఈ క్రమంలోనే పొద్దున లేచినప్పటినుండి క్యాంపు కార్యాలయం వద్ద వుంటూ ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీల ప్రాపకం పొందేందుకు కాంగ్రెస్ కార్యకర్తల ముసుగులో తమ పనులతోపాటు ప్రత్యర్థి కార్యకర్తల పనులు చేసి పెడ్తున్నట్లు, కాంట్రాక్టులు దక్కించుకుంటున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఇక్కడి సమాచారం మాజీ నేతకు చేరవేస్తున్నట్లుకూడా కాంగ్రెస్ వర్గాల్లో బలంగా వినిపిస్తున్న టాక్. తమ కండ్ల ముందే ఎమ్మెల్యే ఎమ్మెల్సీలను చులకన చేసినవారు కాంగ్రేస్‌పార్టీ ముసుగులో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అనుచరులమంటూ విపక్ష పార్టీల కార్యకర్తలకు పనులు చేసిపెట్టడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. గత ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలో ఉండిన కొందరు గత పాలకుల వైఖరి పట్ల విసుగు చెంది బహిరంగంగా మద్దతు ఇవ్వడానికి భయపడిలోపాయి కారిగా కాంగ్రెస్‌కు సహకరించిన వారు వారు కొందరు ఉండవచ్చు వారికన్నా అవకాశవాదులదే క్యాంపు కార్యాలయంలో హవా కొనసాగుతుందన్న భావన సర్వత్రా వినిపిస్తున్నది.

***వివాస్పదులకు వెల్‌కం?***

గత ప్రభుత్వ పాలనలో ల్యాండ్, శ్యాండ్, మైనింగ్, సెటిల్‌మెంట్ మాఫియాగా పేరు ప్రక్యాతులు గాంచిన కొందరు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే కులాన్ని, మతాన్ని, బంధుత్వాలను అడ్డుపెట్టుకుని క్యాంపు కార్యాలయంలోకి అడుగు పెట్టేందుకు చేసిన ప్రయత్నాలను ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు నిర్ధ్వందంగాతోసి పుచ్చారు. అయితేఇటీవల అలాంటి మాఫియా తిరిగి కాంగ్రెస్ కండువా

మిగతా 2లో


నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

# మురికివాడల గోడు పట్టదా..?

- ఏళ్లుగా అసంపూర్తిగానే రోడ్డు విస్తరణ పనులు
- స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఇలాఖాలో క్రీడాకారులు ఇబ్బందులు పడటం బాధాకరం
- టౌన్ హాల్, కూరగాయల మార్కెట్, ఇండోర్ స్టేడియాన్ని వెంటనే అందుబాటులోకి తేవాలి
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో నెలకొన్న పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి...త్వరితగతిన పూర్తి చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం వనపర్తి పట్టణంలో భారీగా తరలివచ్చిన స్థానిక ప్రజలతో కలిసి చింతల ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాతబజార్ లోని కాళీకాంబ ఆలయాన్ని దర్శించుకుని జమ్మిచెట్టు నుంచి గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్, రాజీవ్ చౌక్, వివేకానంద చౌరస్తా మీదుగా హాకీ అకాడమీ వరకు సమస్యలు తెలుసుకుంటూ ఉత్సాహంగా వాకింగ్ చేశారు ఈ సందర్భంగా రాచాల మీడియాతో మాట్లాడుతూ ఏళ్ళుగా అసంపూర్తిగానే రోడ్ల విస్తరణ ప్రక్రియ సాగడం సిగ్గుచేటని, రోడ్ల విస్తరణ పనులు వెంటనే పూర్తి చేసి బాధితులను ఆదుకోవాలన్నారు.. కోట్లాది రూపాయల ప్రజా ధనంతో నిర్మించిన టౌన్ హాల్, కందకం యందు నిర్మించిన కూరగాయల మార్కెట్ సముదాయాన్ని మరియు ఇండోర్ స్టేడియాన్ని వెంటనే అందుబాటులోకి తేవాలన్నారు.గాంధీ చౌకులో ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు షెల్టర్ మరియు మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. టౌన్ పోలీస్ స్టేషన్ ముందు తవ్విన రోడ్డును వెంటనే పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

మిగతా 2లో

# మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

• అచ్చంపేటలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు, రేషన్ కార్డుల పంపిణీ
• రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు





అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలో మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ

మిగతా 2లో

## క్యాంపు కార్యాలయంలో కోవర్టులు
(మొదటి పేజీ తరువాయి)

కప్పు కునేందుకు చర్చలు కొనసాగుతున్నాయన్న వార్తలు కాంగ్రెస్ వర్గాల్లో ఆందోళన కల్గిస్తున్నాయి.

- ప్రస్తుతం క్యాంపు కార్యాలయం వద్ద ద్విపాత్రాభినయం చేస్తున్న కోవర్టులే మాఫియాను క్యాంపు కార్యాలయం దరిచేర్చేందుకు మద్యవర్తులుగా వ్యవహరిస్తున్నారన్న ప్రచారం కొనసాగుతుంది. ఆ ప్రచారంలో వాస్తవం ఏమేరకు ఉందన్న విషయాన్ని పక్కన పెడితే ఎమ్మెల్యే ఎమెల్సీల దృష్టికి ఈ విషయం వచ్చిందాలేదా అన్నది స్పష్టం కావల్సి ఉంది.
- రాజకీయ అవసరాలకోసం గెలుపు బాటకు బలమైన నేతలు కొందరిని పార్టీలోకి తీసుకు రావడం సహజమే అయితే ఇదే అదనుగా చేరిన కొందరు వాతావరణాన్ని కలుషితం చేసి శల్యసారధ్యం ద్వారా ప్రత్యర్థికి కోవర్టులుగా, పాలకుల పతనానికి పథక రచనా సారథులుగా వచ్చే వారి పట్ల అప్రమత్తంగా లేకపోతే జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ ఎన్నికల్లో దెబ్బతినే ప్రమాదం లేకపోలేదన్న భావన సర్వత్రా వ్యక్త మవుతున్నది.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
(మొదటి పేజీ తరువాయి)





లక్ష్యమని అందులో భాగంగనే రానున్న ఐదు సంవత్సరాలలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో లక్ష కోట్ల రూపాయలను మహిళల అభివృద్ధికి కేటాయిస్తున్నామని గుర్తు చేశారు మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 500 గ్యాస్ సిలిండర్, పెట్రోల్ బంకులు మొదలగు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు అచ్చంపేట నియోజకవర్గంలో 3629 మంది సభ్యులు స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు మహిళా సంఘం సభ్యులకు ప్రమాద బీమా 10 లక్షల రూపాయలను సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను మహిళా సంఘాల సభ్యులతోనే అమలు చేయడం జరుగుతుంది అని తెలిపారు సీబీఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అడ్వకేట్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, ఉమామహేశ్వర దేవస్థాన పాలక మండలి చైర్మన్ మాధవ్ రెడ్డి , పాల శీతలీకరణ కేంద్రం చైర్మెన్ దొడ్ల నర్సయ్య యాదవ్ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల అధ్యక్షులు, మహిళా సభ్యులు, మహిళలు సభ్యులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## మురికివాడల గోడు పట్టదా..?
(మొదటి పేజీ తరువాయి)



పాత బస్టాండును త్వరితగతిన నిర్మించి ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని ఆర్టీసీ అధికారులను కోరారు. హాకీ అకాడమీలో క్రీడాకారులకు సరైన వసతులు లేవని, గత ఐదేళ్లుగా ఒక్క హాకీ స్టిక్ కూడా ఇవ్వలేదని క్రీడాకారులు రాచాల దృష్టికి తీసుకురాగా...స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ ఇదే జిల్లాకు చెందిన నాయకుడని, తన స్వంత నియోజకవర్గంలో క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కోవడం బాధాకరమని, క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ప్రతీ కాలనీకి సీసీ రోడ్లు, శివారు కాలనీల వరకు నల్లా కనెక్షన్లు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో బీసీ బాలుర కళాశాల వసతి గృహం మంజూరు చేసి రూ. 1.5 కోట్లు నిధులు కేటాయించారు కానీ స్థలం కేటాయించలేదు. వెంటనే స్థలం కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్ పట్టణ అభివృద్ధిపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యలపై ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని, వచ్చే స్థానిక, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టి వారిని గెలిపించుకుంటామన్నారు. మార్నింగ్ వాక్ కార్యక్రమానికి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్, వహీద్, రమేష్ సాగర్ తదితర యువ నాయకులు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, శ్రీరంగాపూర్ మండల అద్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, మదనాపూర్ మండల కన్వీనర్ నరసింహ యాదవ్, ప్రసాద్ గౌడ్, నాగరాజు, నరేందర్ సాగర్ యశ్వంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగునీటి సమస్యకు చెక్ పెట్టేందుకు ఎమ్మెల్యే కృషి
### - ఏఎంసి వైస్ చైర్మన్ జవాజి శేఖర్ గౌడ్



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యకు చెక్ పెట్టేందుకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగానే సోమవారం రాజాపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామంలో తన సొంత నిధులతో బోరు వేయించినట్లు ఏఎంసీ వైఎస్ చైర్మన్ జవాజి శేఖర్ గౌడ్ తెలిపారు. ఖానాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆదివారం బోరు డ్రిల్లింగ్ వేయడంతో పుష్కలంగా నీరు వచ్చినట్టు తెలిపారు. గ్రామంలో మరిన్ని మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా ఏఎంసీ వైఎస్ చైర్మన్ జవాజి శేఖర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి జనంపల్లి శశికళ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ నాయక్, వెంకటేశ్వర రెడ్డి, మహిపాల్ రెడ్డి, నారాయణ నాయక్, మోటె సత్యం, రాములు, సత్యం పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల కులవృత్తిని కాపాడుకుందాం
### - నాయి బ్రాహ్మణుల జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి రవి నాయి



**చారకొండ మేజర్‌న్యూస్:** నాయి బ్రాహ్మణుల కుల వృత్తిని (సెలూన్) ఎవరైనా చేసుకోవచ్చని హైకోర్టు తీర్పు ఇవ్వడం చాలా బాధాకరమని నాయి బ్రాహ్మణుల కులవృత్తిని కాపాడుకుందామని అందరూ కలిసికట్టుగా రావాలని నాయి బ్రాహ్మణుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి రవి నాయి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ని దుర్గామాత దేవాలయ ఆవరణంలో నాయి బ్రాహ్మణుల సంఘం మండల నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవి నాయి మాట్లాడుతూ రెండో ప్రపంచ యుద్ధం నాటి నుంచి నేటి వరకు నాయి బ్రాహ్మణులు తమ కులవృత్తిని నమ్ముకొని తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. నాయి బ్రాహ్మణుల వృత్తిని ఎవరైనా చేసుకోవచ్చని హైకోర్టు తీర్పు ఇవ్వడం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మనిషి పుట్టుక నుంచి మరణించే వరకు వారి అవసరాలకు నాయి బ్రాహ్మణులు అవసరం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణులను గుర్తించి ఒక జీవో విడుదల చేసి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శంకరయ్య, తిరుపతయ్య, వెంకటయ్య, సత్యనారాయణ, రాము, పెద్ద వెంకటేష్ ఆంజనేయులు, తిరుమలేష్, కృష్ణయ్య, చిన్న వెంకటేష్, రామకృష్ణ, రమేష్, అనిల్, నిరంజన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## భూ నిర్వాసితులు తమ నివాసాల వద్ద నిరసన



**ఊట్కూరు మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో పేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితులు ధర్మరాజు, పుష్పమ్మ, వికాస్, తమకు న్యాయం చేయాలని సోమవారం వినూత్న నిరసన చేపట్టారు తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని ఎత్తిపోతల ప్రాజెక్టు పరిధిలో భూములు కోల్పోయిన వివిధ గ్రామాల రైతులు తమ ఇళ్ల వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే దశలవారీగా ఉద్యమం చేస్తామని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చేందర్, గౌరవ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి తెలిపారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మూడో వార్డులో కుమ్మరి బాల నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి కర్రెల స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు భర్త కుమ్మరి బుచ్చన్నకు అందజేశారు ఈ కార్యక్రమంలో యాప చెట్టు ఓంకార్ కుర్మయ్య బాలు ప్రసాద్ బి ఆర్ ఎస్ నాయకులు మండల అధ్యక్షుడు బాలరాజు ఎండి మతిన్ ఖాసీం సాయిబాబా నాగమణి ధన్వాడ నాగరాజు తదితరులు ఉన్నారు

## దుంధుబి వాగు ఇసుక గుంతలో బాలుడు మృతి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో వల్లభు రావు పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దుందుభి వాగు నుండి తీసిన ఇసుక గుంతలో బాలుడు ప్రాణాలను మింగేసింది. వర్షాలకు గ్రామం మీదుగా వెళుతున్న దుందుభి వాగు పారింది. ఈ క్రమంలోనే గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఏర్పడిన గుంతలో నీరు నిల్వ ఉండడంతో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా బోనాల పండుగ సందర్భంగా పాఠశాలలకు సెలవు ఉండడంతో గ్రామానికి చెందిన ఇప్పలపల్లి సాయి(7) తన అన్నతో పాటు మరో ఇద్దరు స్నేహితులతో కలిసి దుందుభి వాగులో గుంతలో ఉన్న నీటిలో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లారు. ఈ క్రమంలోనే సాయి ఆ నీటిలోకి దూకి బయటకు రాలేదు. ఇది గమనించిన సాయి అన్నతో పాటు, స్నేహితులు ఆందోళనతో వాగు పరివాహకగా ప్రాంతంలో ఉన్న రైతులకు సమాచారం ఇవ్వగా రైతులు వచ్చి, గుంతలో నుండి బాలుని వెతికి బయటకు తీశారు. అప్పటికే సాయి మృతి చెందాడు విషయం తెలుసుకొని మృతుడి తల్లిదండ్రులు ఇప్పలపల్లి రఘు యాదమ్మ వాగులోని ఘటన స్థలానికి చేరుకొని పడి ఉన్న తమ కుమారుడిని చూసి బోరున విలపించారు,ఈ ఘటనతో గ్రామలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## నేడు దేవరకద్రలో పోచమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు

**దేవరకద్ర మేజర్ న్యూస్:** నేను దేవరకద్రలో పోచమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు సందర్భంగా అమ్మవారి ఆలయనికి రంగులు వేసి మెరుగులు దిద్ది మామిడాకుల తోరణాలతో విద్యుత్ దీపాలతో కలకలలాడుతూ నేడు పండుగ వేడుకలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. నేడు అమ్మవారికి తీపి నైవేద్యంగా బోనం కుండా ఏర్పాటు చేసుకుంటారు సందర్భంగా మహిళలు మట్టికుండలను తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు..

**MISSING DOCUMENTS**

Kotha Yadi Reddy s/o k Narasimha Reddy R/o H.no 1-2 Malkararm village of shamshabad mandal, Ranga Reddy dist Telangana. I purchased the plot view register sale deed no 2053/2017 and 11858/1989 register at SRO Ranga Reddy dist. This document cover has been lost dt 17-07 2025. I went to kalwakurthy by bus reached kalwakurthy bustand. There beside it is an hotal where I was having tiffin. After that I went to wash my hands near wash basin. When I returned back my document cover was missing. If Anybody found that document, please contact me Call no **9848581839**

## రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా?



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తీగలపల్లి గ్రామం నుంచి నవాబుపేట్ మహబూబ్ నగర్ తారు రోడ్డు(నాకా)వరకు వెళ్లే అంతర్గత మట్టి రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు గుంత లమయంగా మారింది.రోడ్డు కోతకు గురి కావడంతో పాటు గుంతలు పడి నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. అధికారులు స్పందించి ఈ మట్టి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని తీగలపల్లి గ్రామా ప్రజలు కోరుతున్నారు.

## మాదాసి కురువ తాలూకా కమిటీ అధ్యక్షుడిగా అంజప్ప



**మక్తల్ మేజర్ న్యూస్** మాదాసి కురువ తాలూకా కమిటీ అధ్యక్షుడిగా ఓబ్లాపూర్ అంజప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణ కేంద్రంలోని సంతబజార్ వద్ద ఉన్న బీరప్ప ఆలయం వద్ద తాలూకా కమిటీని ఎన్నుకున్నారు.నాయకులు దేవరి మల్లప్ప, తంగిడి నాగరాజ్, ఎల్లాలింగ, ఇతర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాలూకా కమిటీ ఉపాధ్యక్షులుగా జి.నర్సిములు, గోవర్ధన్, రాజు కున్సి, కార్యదర్శిగా వీరేశ్ మక్తల్, ఉపకార్యదర్శిగా అమ్మపల్లి నర్సిములు, కోశాధికారిగా నందిమల్ల ఆంజనేయులు, కమిటీ సభ్యులుగా చేగుంట సిద్దు, కొల్లూరు నింగప్ప, కొత్తపల్లి శంకరప్ప ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ కార్యవర్గంను శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదాసి కురువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించని వైద్య సిబ్బంది

**పెద్దకొత్తపల్లి, (మేజర్ న్యూస్)** సీజనల్ వ్యాధుల కాలం మొదలైన వైద్య సిబ్బంది మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించడం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్దకొత్తపల్లి లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్న అందులో పూర్తిస్థాయి సిబ్బంది నియామకం లేక ప్రజలు ప్రభుత్వం వైద్యం అంటేనే భయపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక వైద్యశాలలో వైద్య పరీక్షలు నిర్వహించి ల్యాబ్ టెక్నీషియన్ పోస్టును భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో ఆశా వర్కర్ పోస్టులు ఖాళీగా ఉండటం, పల్లె దావకానల సైతం పేరుకు మాత్రమే ఎం ఎల్ హెచ్ పి లు పని చేస్తున్నారు. మండలంలో యాపట్ల, గంట్రావుపల్లి, మారేడు మాన్ దీన్నేలో పల్లెదవ కనులు ఉన్న వైద్య సిబ్బంది ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో తెలియని పరిస్థితి నెలకొంది అని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాలలో అవగాహన క్యాంపులు నిర్వహించడం లేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి అవగాహన క్యాంపులు నిర్వహించాలని కోరుతున్నారు. సంఘటనలు జరిగితే తప్ప వైద్య శిబిరం నిర్వహించడం లేదని ఇందుకు ఉదాహరణ పెద్దకొత్తపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నిలుస్తుందన్నారు. గ్రామీణ స్థాయిలో పారిశుద్ధ్యం, మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తే చాలావరకు సీజనల్ వ్యాధులు తగ్గే అవకాశం ఉందని, ప్రభుత్వం తగు విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మాజీ ఎంపిటిసి లక్ష్మయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**బాలానగర్ మేజర్ న్యూస్** కేతిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు పెద్దయ్యపల్లి లక్ష్మయ్య జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి తదితరులు ముఖ్యఅతిథిగా హాజరై లక్ష్మయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పాత్ర పోషిస్తున్న లక్ష్మయ్యను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి, బీఆర్ఎస్పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుండేడు చెన్నారెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, లింగు నాయక్, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు తిరుపతి నాయక్, జగన్ నాయక్, నాగేం దర్ నాయక్, గోపి నాయక్, నాగిరెడ్డి, తదితరులు పాల్గొనీ శుభాకాంక్షలు తెలిపారు.

# కార్యకర్తలను విస్మరిస్తే గద్వాల్ నుండి గాంధీభవన్‌కి పాదయాత్ర చేస్తాం

- గద్వాలలో బిసి నాయకత్వాన్నికి తీరాన్ని అన్యాయం
- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్
- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, టిపిసిసి మెంబర్ గంజిపేట్ శంకర్





**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** గల్లి నుండి ఢిల్లీ దాకా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఎస్సీ ఎస్టీ, బీసి మైనార్టీ ప్రజల మెజార్టీతో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని అలాంటి ప్రభుత్వంలో గద్వాల ప్రాంతంలోని బడుగు బలహీన వర్గాల ఎదుగుదలను అణచివేతకు కాంగ్రెస్ పార్టీ గురి చేస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ ఆరోపించారు.సోమవారం జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విస్తృత స్థాయి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గద్వాల మున్సిపల్ మాజీ చైర్మన్ బిఎస్ కేశవ్, టిపిసిసి మెంబర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు గద్వాలలో బలహీన పరిస్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీని బలోపేతం కోసం అధిష్టాన పిలుపు మేరకు ఇంచార్జి సరిత నేతృత్వంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశారని అన్నారు. సరిత తిరుపతయ్య నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరిగిందని,2023 అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో సరిత ఓటమి పాలయ్యారని గుర్తు చేశారు.కాని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని గంపెడు ఆశలతో ఉన్న పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఇక్కడ ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పూర్తిగా విస్మరిచ్చిందన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పాటు అనంతరం పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు గాని సంక్షేమ ఫలాలు గాని ఏమాత్రం పొందడం లేదని అయినప్పటికీ ఎక్కడ నిరుత్సాహపడకుండా ఇంచార్జ్ సరిత నాయకత్వంలో ఇప్పటికి పార్టీ కోసం శ్రమిస్తూ పార్టీ పిలుపు మేరకు పని చేస్తున్నారని అన్నారు. గల్లి నుండి ఢిల్లీ దాక బడుగు బలహీనవర్గాల ప్రజలు రాజకీయంగా ఎదగాలని సంకల్పంతో 42 శాతం రిజర్వేషన్ బీసీల కల్పిస్తూ ఏఐసిసి అగ్రనేత పార్లమెంటు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో ముందుకు సాగుతున్న తరుణంలో అందుకు భిన్నంగా గద్వాల బీసీ నాయకత్వంపై అధిష్టానం వ్యవహరించడం ఏమిటో కాంగ్రెస్ పార్టీలో సరిత పాత్ర ఎంటోసరిత నాయకత్వం అవసరమో లేదో అధిష్టానం స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ గద్వాలలో ప్రతిష్టాత్మకంగా ఉండాలంటే స్థానిక సంస్థల ఎన్నికలలో సరిత వర్గీయులకే ఇందిరమ్మ కమీటీ మరియు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో పార్టీ కార్యకర్తలకు అవకాశం కల్పించాలని, కాంగ్రెస్ పార్టీలో సరితకు సముచిత స్థానం కల్పించాలని వేదికపై నుంచి కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరారు. 2023 అసెంబ్లీలో ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సరిత అధ్వర్యంలో ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేశారు. నియోజకవర్గంలోని కొన్ని శక్తులు ఆమె ఓటమికి కుట్రలు చేసిన నైతికంగా ఆమె ప్రజల మనన్నలు పొందిన నేతగా ఎదిగినా బహుజన బిడ్డగా చోటు దక్కించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ కోసం ఓటు వేసిన కార్యకర్తలను విస్మరించి దొడ్డిదారిన వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే లను ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి సంక్షేమ పథకాలు వారికి అందేలా ప్రోత్సహించడం ఎంత వరకు సమంజషం అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన వారిని కాదని ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి అరు గ్యారెంటీలు ఎలా ఇస్తానారో పార్టీ పెద్దలు సమాలోచించలన్నారుబిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే తాను ఏ పార్టీలో ఉన్నాడో తనకే తెల్వదని, అలాంటప్పుడు పార్టీ కండువ కప్పుకోకుండా కాంగ్రెస్ పార్టీ సమావేశాలో ఏ విధంగా పాల్పడుతున్నారో అదిష్టానం తెలుసుకోవాలన్నారు. గద్వాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమైన సమయంలో పార్టీని బలహీనపరచడానికి ప్రత్యర్థులు కుట్రలు పనుతున్నారని ఆరోపించారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారి కాకుండా దొడ్డిదారిన వచ్చిన నాయకులకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భీఫామ్‌లు అందజేస్తే గద్వాల నుంచి గాంధీభవన్‌కు పాదయాత్ర చేస్తామని హెచ్చిరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు మధుసూదన్ బాబు,బల్గేర నారాయణ రెడ్డి, మహ్మద్ ఇసాక్, మాచర్ల వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్, జనరల్ సెక్రటరీ యెస్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, పులిపాటి వెంకటేష్, డి.ఆర్,శ్రీధర్, కోటేష్, వాకిటి సంజీవులు, యూసూఫ్, ఎస్.కృష్ణ, మహేష్, పార్వతీ, అడ్వకేట్ షాఫీవుల్లా, సురేష్, నాగరాజు, పాతపాలెం ఆనంద్ గౌడ్, మహానంది రెడ్డి, పటేల్ శ్రీనివాసులు, అరగిద్ద బాలకృష్ణ,సీసాల వెంకట్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్, లైసెన్స్, ఇన్స్యూరెన్స్ వాహనదారులకు తప్పనిసరి : ఎస్సై జగదీశ్వర్



**కోడేరు, మేజర్ న్యూస్:** వాహనదారులు హెల్మెట్, లైసెన్స్, ఇన్స్యూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా తమ దగ్గర ఉంచుకోవాలి. ఎవరు ఎక్కడ చెక్ చేసిన అవి తమ దగ్గర ఉండడంతో రక్షణగా ఉంటాయి కాబట్టి వీటిపై ప్రతి ఒక్కరు జాగ్రత్త తీసుకోవాలి. లైసెన్స్, ఇన్స్యూరెన్స్ పై మీరు కలిగించే అవగాహన ఏమిటి ? లైసెన్స్, ఇన్స్యూరెన్స్ ప్రతి వాహనదారుడు కలిగి ఉండాలి. ఎందుకనగా వాహనానికి ఇన్స్యూరెన్స్ ఉన్నట్లయితే అనుకోకుండా ఏదైనా ప్రమాదానికి గురై ఎవరైనా మృతి చెందినట్లయితే ఆ కుటుంబానికి ఇన్స్యూరెన్స్ పరంగా ఇన్స్యూరెన్స్ కంపెనీవారు నష్ట పరిహారంగా డబ్బులు చెల్లిస్తారు. అలాంటి సమయంలో ఇన్స్యూరెన్స్ కంపెనీ వారు బాధితుడికి లైసెన్స్ ఉందా అని ఆరా తీస్తారు. బాధితుడికి లైసెన్స్ కచ్చితంగా ఉన్నట్లయితేనే ఇన్స్యూరెన్స్ డబ్బులు వస్తాయి. లైసెన్స్ లేనట్లయితే ఇన్స్యూరెన్స్ ఉన్నప్పటికీ కూడా ఇన్స్యూరెన్స్ కంపెనీ నుండి డబ్బులు రావు. ఈ నష్ట పరిహారాన్ని వాహన యజమాని చెల్లించాల్సి వుంటుంది. దీంతో చనిపోయిన కుటుంబం గానీ, ప్రమాదం జరగడానికి కారకులైన వ్యక్తి కుటుంబం గానీ రోడ్డున పడాల్సిన దుస్థితి నెలకొంటుంది. అందుకే ప్రతి ఒక్కరికి లైసెన్స్, ఇన్స్యూరెన్స్ తప్పక అవసరమని చెక్ చేస్తాం. దీన్ని కొందరు తప్పుగా భావించి లైసెన్స్, ఇన్స్యూరెన్స్ లేకపోతే ఫైన్ వేస్తారని తప్పించుకు తిరుగుతుంటారు కానీ ఇది వారి భద్రత కోసమేనని వాహనదారులు, ప్రజలు అర్థం చేసుకోవాలి. డ్రంకెన్ డ్రైవ్ పై మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటి ? మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుంటారు. అలాంటి సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉంది కాబట్టి డ్రంకెన్ డ్రైవ్ లో భాగంగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారిని గుర్తించి అట్టివారిపై కేసు నమోదు చేస్తున్నాం. అనంతరం వారిని కోర్టులో హాజరు పరుస్తున్నాం. కోర్టు ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయి

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన మండల నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎస్సార్ నగర్ లో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరియు నారాయణపేట నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి, నియోజకవర్గఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగింది. అందులో భాగంగా దామరగిద్ద మండల కేంద్రంలో మంజూరైన ఇండ్లకు భూమి పూజలు నిర్వహించడం జరుగుతుంది అని లబ్దిదారులు త్వరగా నిర్మాణం మొదలు పెట్టి, మొదటి దశ నిర్మాణం పూర్తయితే వెంటనే వారి అకౌంట్లో డబ్బులు జమవుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ కే.బాల్ రెడ్డి, పుట్టి ఈదప్ప, కాజ మియా, కన్కి రెడ్డి, బర్ల ఆనంద్, వెంకట్రామిరెడ్డి, ఊదరి నరసింహ, తమ్మలి రఘు, డాక్టర్ వెంకట రాములు, దేవర వెంకటప్ప యువ నాయకులు తమ్మలి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

### - సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నీ నెహ్రూ చౌరస్తా సోమవారం తెలకపల్లిమండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను ఘనంగా గో నిర్వహించారు, ఈ సందర్భంగా కేకును కోశారు, టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. సంబరాల్లో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే పేదలకు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు, రాను నా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మాజీ ఎంపిటిసి ముప్పిల్లి నిరంజన్ మాజీ సర్పంచ్ సూర్య బాల గౌడ్ తెలకపల్లి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాపురం రేనయ్యపెద్దూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీరం బుచ్చిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ బాలా గౌడు కాంగ్రెస్ మహిళా నాయకురాలు మామిళ్ళపల్లి శారదకాంగ్రెస్ యువజన నాయకులు గుగ్గిల ప్రకాష్ కొమ్ము శేఖర్ ఎల్లస్వామి వాటర్ లక్ష్మణ్ కుమ్మరి రాముడు ఎండి ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తిపట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన



వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజమోదిన్, ఆంజనేయులు, పుస్తకాల రాహుల్, జమ్ముల శ్రీకాంత్, సంతు యాదవ్, రామకృష్ణ, ప్రవీణ్, రేష్మ, రెహానా, ఆరిఫ్, దున్న భాస్కర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, మహేష్, పరశురామ్ తదితరులు ఉన్నారు.

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పుట్టినరోజు సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల



నియోజకవర్గ ఇంచార్జీ సరిత ఆదేశానుసారం గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి ఖర్గే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నాయకత్వ విలువలలో నిలకడగా, దశాబ్దాల రాజకీయ అనుభవంతో దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన వ్యక్తి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణ మేజర్‌న్యూస్:** అఖిల భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన సందర్భంగా సోమవారం మండలంలో యూత్ కాంగ్రెస్ మండల



కమిటీ అధ్వర్యంలో ఖర్గే జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆనంతరం పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగేష్, అబ్దుల్ ఆసిఫ్, సంతోష్ పాటిల్, అబ్దుల్లా, ఇమ్రాన్, అంబ్రేష్ గౌడ, రమేష్, షాహిద్ ,సుగురేశ్, రఫీ, అజ్మీర్, తయ్యబ్, తిమ్మప్ప, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో వసతిగృహాలను ప్రారంభించిన రాజ్ కుమార్ రెడ్డి

### - రాజ్ కుమార్ రెడ్డికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని క్యాతన్ పల్లి శ్రీ వీరభద్రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన వసతిగృహాలను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సోమవారం ముఖ్యఅతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ రెడ్డికి, ఫౌండేషన్ సభ్యులకు దేవాలయ నిర్వాహకులు, పురోహితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కల్యాణార్థం దేవాలయ ఆవరణలో హోమాన్ని చేపట్టారు. దాతల సహకారంతో నిర్మించిన వసతిగృహాలను దేవాలయ నిర్వాహకులు, దాతలతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. రాజ్ కుమార్ రెడ్డిని దేవాలయ నిర్వాహకులు, దాతలు శాలువలతో,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నారాయణ, ఉపాధ్యక్షులు బసంత్ రాజ్ పటేల్, కోట్లీ శరణప్ప, బసిరెడ్డి, మోహన్ రెడ్డి, గంగాధర్, పురోహితులు శివకుమార్ స్వామి శరణయ్యస్వామి , గణేష్, చెన్ను, ఫౌండేషన్ సభ్యులు, దాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహ ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానాన్ని స్థానిక అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి ఈవో పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. పూజ అనంతరం దేవస్థానం లోపల బయట మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయ ఆస్తులను పరిరక్షించడానికి కృషి చేస్తున్నామని తెలకపల్లి మండలంలోని పర్వతాపూర్ గ్రామంలో అన్యాక్రాంతమైన భూమిని కబ్జాదారుల పేరు తొలగించి దేవుని పేరు ఎక్కించడం జరిగిందని. అలాగే తెలకపల్లి గ్రామంలో అన్యక్రాంతమైన భూమిలో వెలసిన ఇండ్లను వాణిజ్య సముదాయాలను సర్వే నిర్వహించి హద్దులను నిర్ణయించడం జరిగిందని త్వరలో వాటిపైన కార్యాచరణ ప్రకటిస్తామని మరియు దేవాలయంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ వేముల నరసింహారావు, ఈఓ నరసింహులు, పాలకమండలి సభ్యులు చలమల గణేష్ గౌడ్, స్వరూపారెడ్డి, అచ్చంపేట వ్యవసాయ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మాజీ ఎంపీపీ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచులు గోవర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, ఇంద్రారెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు వంగ గిరి వర్ధన్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ ముకురాల మోహన్ గౌడ్, బాల రావు, విజేందర్ రెడ్డి, రామచందర్, పానం సైదులు,సామ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుల దురహంకారం ప్రదర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

### - ఖండించిన బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మోడల శ్రీనివాస్ సాగర్

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మూడురోజుల క్రితం కొల్లాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బట్టలు ఉతికే జాతికి చెందిన వీర్లపల్లి శంకర్‌ని షాద్ నగర్ ఎమ్మెల్యే చేశాను. చేపలు పట్టుకునే వాకిటి శ్రీహరిని ఇవాళ మంత్రిని చేశాను అంటూ ప్రసంగించడం దురహంకారానికి నిదర్శనమని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మోడల శ్రీనివాస్ సాగర్ సోమవారం ఒక ప్రకటనలో ఖండించాడు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి ఇలా సహచర ఎమ్మెల్యేలను కులం పేరును సంబోధించకుండా వాళ్ల వృత్తిని చెప్పి మాట్లాడడం బీసీ సమాజానికి జరిగిన అవమానంగా భావిస్తున్నామని, భవిష్యత్తులో ఇలా సంబోధించకుండా ఉంటే మంచిదని అలాగే లక్షల మంది అభిమానాన్ని చూరగొని ఎమ్మెల్యే గా గెలిచారని అటువంటివారిని ఇలా మాట్లాడడం అగ్రకుల ఆధిపత్య నాయకుడు అయిన రేవంత్ రెడ్డికే చెల్లుతుందన్నాడు. తోటి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మరియు సహచర మంత్రి అయిన వాకిటి శ్రీహరిని ఇలా మాట్లాడటం వాళ్ళ మనోభావాల్ని దెబ్బతీయడం తో వాళ్ళ కులాన్ని కూడా అవమానించడమే అని శ్రీనివాస్ సాగర్ అన్నాడు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా నామినేటెడ్ పోస్టుల్లో గాని కార్పొరేషన్ చైర్మన్ ల విషయంలో గాని బీసీలకు సరైన ప్రాతినిధ్య లేని జిల్లాగా మిగిల్చింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే కదా అని చెప్పూ బీసీల పట్ల చిన్నచూపు చూస్తే భవిష్యత్తులో వ్యతిరేకతను కూడాకట్టుకోవాల్సి వస్తుందని శ్రీనివాస్ సాగర్ తెలిపారు.

## ఘనంగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు



**మక్తల్ మేజర్‌న్యూస్** పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ రవికుమార్ ఆధ్వర్యంలో అఖిలభారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కర్ణాటకలోని యాదగిరి జిల్లా గుర్మిట్కల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా మల్లికార్జున్ ఖర్గే విజయం సాధించారని, మరోసారి చిత్తాపూర్ అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారని, రెండు పర్యాయాలు గుల్బర్గా నియోజకవర్గం నుంచి లోక్ సభ సభ్యుడిగా, ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారని కాంగ్రెస్ నేతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక శాఖ, డెయిరీ, క్రీడలు, యువజన సర్వీసులు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరికి మల్లికార్జున ఖర్గే గాడ్ ఫాదర్ లాంటివారని, రాజకీయంగా వాకిటి శ్రీహరి ఎదుగుదలకు మల్లికార్జున ఖర్గే పూర్తి స్థాయిలో అండదండలు అందించారని కొనియాడారు. మల్లికార్జున ఖర్గే రాబోవు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండల అధ్యక్షుడు రాజప్ప గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కట్ట సురేష్ కుమార్ గుప్తా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి .గణేష్ కుమార్, ఏ. రవికుమార్, గొల్లపల్లి నారాయణ, కోళ్ల వెంకటేష్, గాయత్రి అనిల్, సాయి ఫైనాన్స్ శీను, బోయ వెంకటేష్, కె.నాగేందర్, వాకిటి శ్యాము, ఫయాజ్, ఓబులేష్, జి.రవికుమార్, కల్లూరి గోవర్ధన్, పంచలింగాల నాగేష్ తదితరులు పాల్గొన్నారు

## అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్: ప్రభుత్వ ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో వివిధ సబ్జెక్ట్ అధ్యాపకుల ఖాళీలను భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు డా. కె. పద్మావతి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులకు తమిళనాడు, కర్ణాటక, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు సంబంధిత పీజీలో 55% మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50% మార్కులు సరిపోతాయి. పీహెచ్‌డీ లేదా నెట్ ,లేదా సెట్ అర్హతలను కలిగి ఉండాలి. దరఖాస్తు విధానం: అర్హతగల అభ్యర్థులు తమ అన్ని ధ్రువపత్రాల నకళ్లతో సహా దరఖాస్తులను ఏం వి ర్ స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో సమర్పించాలి. దరఖాస్తుల స్వీకరణ తేదీలు: జూలై 23, 2025 నుండి జూలై 24, 2025 వరకు కార్యాలయ వేళల్లో. ఇంటర్వ్యూ వివరాలు: అర్హతగల అభ్యర్థులకు జూలై 25, 2025న ఉదయం 10 గంటల నుండి ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని కళాశాల ప్రధానాచార్యులు తెలిపారు.

## ఉమామహేశ్వర దేవస్థానానికి దాతల విరాళం



**అచ్చంపేట మేజర్ న్యూస్:** మండలపరిధిలో గల శ్రీశైల ఉత్తర ముఖ ద్వారం అయిన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంనో సోమవారం కల్వకుర్తి మండలానికి చెందిన ఎం క్రాంతి కుమార్ వారి ధర్మ పత్ని శిరీష వారి కుమారుడు ఉమామహేశ్వర్ జన్మదిన సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రాన్ని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి ఆలయం అభివృద్ధి మరియు నిత్య అన్నదాన కార్యక్రమం మొదలగు అభివృద్ధి పనులు చూసే తమ వంతుగా నిత్యా అన్నదానమునకు రూపాయలు 25,116.00 విరాళంగా ఆలయ ఈవో శ్రీనివాసరావుకు అందించారు. వీరిని ఆలయం నుంచి గణపతి పూజ అభిషేకము కుంకుమార్చన పూజలు చేయించి సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయం చైర్మన్ బీరంమాధవ రెడ్డి, పాలక మండలి సభ్యులు, మరియు సతీష్ జూనియర్ అసిస్టెంట్ మరియు కవి కుమార్ రమేషు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్ మహంకాళి బోనాల పండుగలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** హైదరాబాదులోని లింగంపల్లి మహంకాళి బోనాల పండుగకు అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్న వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మహంకాళి బోనాల కు బండి శివరాజ్ ముదిరాజ్ ఫ్యామిలీ పిలుపుమేరకు అమ్మవారిని దర్శించుకుని పూజించడం ఎంతో సంతోషదాయకమని ప్రతి సంవత్సరం ఇలాగే అందరూ సంతోషంతో పండగల జరుపుకోవాలని రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారు ప్రజలకు ఏ కష్టం రాకుండా చూసుకోవాలని సతీష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో హైదరాబాద్ నగర బీసీ సంఘం నాయకుడు రాజు ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, కోన హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానికసంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు సత్తా చాటాలి

### - మాజీ జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం శంకరమ్మపేట గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా దేవరకద్ర మాజీ శాసన సభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచనమేరకు రాబోయే స్థానిక సంస్థల జడ్పిటిసి ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కలిసికట్టుగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు గాని హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర అన్ని వర్గాల ప్రజానీకాన్ని మోసం చేసిందని, రాబోయే ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మదనాపురం మండల కో ఆప్షన్ చాంద్ పాషా, విజయేందర్ రెడ్డి, మాసన్న, రాజకుమార్, రవికుమార్, డబ్బ కృష్ణయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు చంద్రయ్య, శంకర్, కృష్ణయ్య, చంద్రయ్య, తిరుపతయ్య, రాజ్ కుమార్, గిరిబాబు, అంజి, గర్వి వెంకటేష్, గర్వి నాగన్న, రంగం కొండన్న, నరసింహ, వాకిటి రాములు, శివ, శ్రీనుసాగర్, రమేష్, తిరుపతయ్య, ఆంజనేయులు, నరేష్, శ్రీకాంత్, అరుణ్ మరియు గ్రామ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేడు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న ఎమ్మెల్యే డా"చిట్టెం పర్ణిక రెడ్డి

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** నారాయణ పేట నియోజక వర్గ స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి నేడు నియోజక వర్గంలోని వివిధ మండలలో పర్యటించనున్నారు.సాయంత్రం 04:00 గంటలకు దామరగిద్ద ఎంపీడీఓ కార్యాలయంలో దామరగిద్ద మండలానికి చెందిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున లబ్ధిదారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం

### - సైబర్ నేరల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### - కల్వకుర్తి డిఎస్పి సింగిరెడ్డి వెంకట్ రెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయమని కల్వకుర్తి డిఎస్పి సింగిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డితో కలిసిసీసీ కెమెరాలను ప్రారంభించారు. అంతకుముందు కాలనీలోని పార్కులో కాలనీవాసులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు, అనంతరం కాలనీ ప్రెసిడెంట్ ఎముక జంగయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మనుషులకు సమానమని, సీసీ కెమెరాలతో నేరాలను గుర్తించడం సులువుతుందని డిఎస్పి తెలిపారు, ఇంటిలోనే కాకుండా రోడ్డుపై ఉండే వధంగా సీసీ కెమెరాలు అమర్చుకోవాలని డిఎస్పి సూచించారు, ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరాలతో సులువుగా గుర్తించి కేసులను చేదించవచ్చని డీఎస్పీ చెప్పారు, ఎలాంటి క్రైమ్ జరిగిన తప్పనిసరిగా 100 కు ఫోన్ చేయాలని డిఎస్పి సూచించారు, ఆన్లైన్ మోసాలు జరిగినప్పుడు





వెంటనే 1930 నెంబర్ కు డయల్ చేయాలని డిఎస్పి తెలిపారు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ఆన్లైన్లో ఎలాంటి యాప్స్ గాని మెసేజ్ లు వచ్చిన రిప్లై ఇవ్వకూడదని డీఎస్పీ తెలిపారు, %ఖజూఎ% తో వచ్చే ఫైల్ ను ఓపెన్ చేయకూడదన్నారు, ప్రజలను రాజ్యాంగాన్ని రక్షించేది పోలీస్ అని, పోలీసులకు సహకరించాలని డిఎస్పి కోరారు, భగత్ సింగ్ కాలనీ ప్రజలను డిఎస్పి అభినందించారు, ఈ కాలనీని ఆదర్శంగా తీసుకొని కల్వకుర్తి పట్టణమంతా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని డిఎస్పి సూచించారు, అదేవిధంగా సీఐ నాగార్జున మాట్లాడుతూ నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో అవసరమని సిఐ తెలిపారు, ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఎలాంటి దొంగతనాలు జరిగిన త్వరగా చేదించే అవకాశం ఉంటుందని సీఐ తెలిపారు, ఇండ్లలో దొంగతనాలు జరగకుండా ఉండేందుకు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ సూచించారు,. సైబర్ నేరాల పట్ల ప్రజలు ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో అవగాహన కల్పించారు, ప్రతి ఒక్కరికి నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు, సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం పట్ల కాలనీ ప్రజలను సీఐ నాగార్జున అభినందించారు, నీ కాలనీని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ నాగార్జున సూచించారు, అదేవిధంగా ఎస్సై మాధవరెడ్డి మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో అసంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా పోతుందని ఎస్ఐ తెలిపారు, ఏదైనా ఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరాల రికార్డు ఆధారంగా సాక్షానికి బలంగా ఉంటుందని ఎస్ఐ తెలిపారు, అపరిచిత వ్యక్తులను సీసీ కెమెరాలలో సులువుగా గుర్తించవచ్చని ఎస్ఐ తెలిపారు, ప్రతి కాలనీలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు కాలనీ ప్రెసిడెంట్ ఎముక జంగయ్య మాట్లాడుతూ కాలనీ ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు, ఏ సమస్య వచ్చిన అందరం కలిసి పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నట్లు ఎముక జంగయ్య పేర్కొన్నారు, కాలనీలో మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని, అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగిందని తెలిపారు, అందరి సహకారంతో భగత్ సింగ్ కాలనీని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ కాలనీ గా చేయడమే లక్ష్యమని ప్రెసిడెంట్ ఎముక జంగయ్య చెప్పారు, అనంతరం డిఎస్పి, సీఐ, ఎస్సైలను కాలనీ వాసులతో కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు, అదేవిధంగా ఈ కార్యక్రమంలో చిన్నారులు సాంస్కృతిక నృత్యాలతో అందరిని అలరించారు, అనంతరం కాలనీవాసులు జర్నలిస్టులను శాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు, ఎంఈఓ శంకర్ నాయక్, కాలనీ ప్రధాన కార్యదర్శి పాయిళ్ళ గోపాల్, వైస్ ప్రెసిడెంట్ లింగారెడ్డి, జగదీష్, కోశాధికారి నాగభూషణం, సభ్యులు రామకృష్ణ, గోపాల్ రెడ్డి, మహేష్, పరిపూర్ణ చారి, రాజు చారి, బాలరాజు, నరసింహ, శివ,బాబా, కాలనీ మహిళలు తదితరులు ఉన్నారు.

# దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ సమస్యలపై సిపిఎం సర్వే

### - తక్షణమే సమస్యలు పరిస్కరించాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ రాములు





**పాలమూరు మేజర్ న్యూస్:** దివిటిపల్లి డబుల్ బెడ్రూమ్ కాలనీలో నెలకొని ఉన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు డిమాండ్ చేశారు. సోమవారం ఆపార్టీ నాయకులు బి.చంద్రకాంత్ కడియాల మోహన్, రాజ్ కుమార్లతో కలిసి డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డివిటిపల్లి డబల్ బెదురూమ్ రూమ్ కాలనీకి రోడ్డు సౌకర్యం అధ్వానంగా ఉందన్నారు. ఇళ్ల మధ్య సిసి రోడ్లు వేయనందున వర్షం నీటి ప్రవాహానికి కాలువలు, గుంతలు పడి, రాళ్లు తెలి ప్రజలు నడవడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.వీధి దీపాలు వెలగడం లేదని, మంచి నీటి బోరు చెడిపోయి మూడు నెల్లు గడుస్తున్న బాగు చేసే దిక్కు లేదని అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం స్పందించడం లేదని విమర్శించారు. కొన్నిచోట్ల డ్రైనేజీలు పగిలి వీధుల్లో దుర్గంధం వెదజల్లుతుందన్నారు. కాలనీ ప్రజలు, విద్యార్థులు రాకపోగలు సాగించేందుకు వీలుగా రోడ్డును సరిచేయాలని డిమాండ్ చేశారు. రైల్వే స్టేషన్ కాంపౌండ్కు గేటు ఏర్పాటు చేస్తే దూరం తగ్గుతుందని,



తక్షణమే గేట్ ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే కాలనీ ప్రజలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ గ్రామ కార్యదర్శి, భాను ప్రసాద్, నాయకులు వర్ధ గలన్న పాల్గొన్నారు.

## 3వ మహా సభలను విజయవంతం చేయండి




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సిపిఐ జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ నియోజవర్గ ఇన్చార్జి పులిజాల పరుశు రాములు తెలిపారు. పట్టణం లోని సిపిఐ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగష్టు 1, 2వ తేదిలో సిపిఐ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా 3వ మహాసభలు కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆగష్టు 1న హైదరాబాద్ చౌరస్తా వద్ద ఉన్న మార్కెట్ యార్డ్ లో మధ్యాహ్నం 3గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నమని తెలిపారు, ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ హాజరవుతారని తెలిపారు, ఆగష్టు 2వ తేదీన ఎంపిడివో కార్యాలయం ఎదురుగా ఉన్న శుభం ఫంక్షన్‌హాల్‌లో సభ ఉంటుందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా నలు మూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు డాక్టర్ శ్రీనివాసులు, ఊర్కొండ సిపిఐ మండల కార్యదర్శి దార దాసు శంకర్ తదితరులు ఉన్నారు.

## సిపిఐ నాగర్‌కర్నూల్ జిల్లా 3వ మహాసభలను విజయవంతంచేయండి

### - సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం బాల నరసింహ

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్, లక్ష్మణాచారి భవన్లో సోమవారం సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం కే,యేసయ్య అధ్యక్షతన జరిగింది, జిల్లా కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం బాల నరసింహా పాల్గొని మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలో జరగబోయే ఆగస్టు 1,2 తేదీలలో జరిగే నాగర్ కర్నూల్ జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని కోరారు, ఎన్నికల ముందు వచ్చిన హామీలు నెరవేర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయి, కేంద్ర ప్రభుత్వం అధికారం కు వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా హిందూ, ముస్లిం మతాల మధ్య స్విచ్ పెడుతూ ప్రజా పాలనను గాలికి వదిలేశారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతు భరోసా రుణమాఫీ నిధులు విడుదల చేసి రైతులకు బ్యాంకు అకౌంట్ లో జమ చేయాలని అన్నారు, భారత కమ్యూనిస్టు పార్టీ,( సిపిఐ ) 1925 డిసెంబర్ 26, 2025 డిసెంబర్ 26 100 ఏళ్ళు చరిత్ర కలిగి న పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్కటి భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని గర్వంగా చెప్పగలము, నిత్యం అనేక ఉద్యమాలు పోరాటాలు హక్కులు కోసం ఎన్నో ప్రాణం త్యాగాల తోటి 1,500 మంది వీరమరణం పొందారు, భారత కమ్యూనిస్టు పార్టీకి పేదల పక్షాన పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ, ఎప్పటికీ చరిత్రలో ప్రజల మధ్యనే పదిలంగా ఉంటుందని ఆయన అన్నారు, ఆగస్టు ఒకటవ తేదీ న కల్వకుర్తి పట్టణంలోభారీ ర్యాలీతోపాటు బహిరంగ సభ హైదరాబాద్ చౌరస్తా వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉంటుంది, అందుకు గాను జిల్లా వ్యాప్తంగా సిపిఐ కార్యకర్తలు సానుభూతిపరులు అత్యధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, బహిరంగ సభ ప్రజానాట్యమండలి కళాకారులు బృందంతో ఆటపాటలతోటి వివిధ కళారూపాలలో ప్రదర్శనలు ఉంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే, కే,సాంబ శివరావు, సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, హెచ్ ఆనంద్ జీ, వార్ల వెంకటయ్య, కే కేశవులు గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టీ, నరసింహ, ఆర్ ఇందిరమ్మ,ఈర్ల చంద్రమౌళి, కొమ్ము భరత్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పి కృష్ణాజి, టీ శివుడు, బొల్లెద్దుల శ్రీనివాసులు, వీ రవీందర్, ఎండి, కుద్బుద్దిన్, డి బాలమురళీకృష్ణ, సూర్య శంకర్ గౌడ్, ఫుల్జాల పరశురాములు, మారేడు, శివ శంకర్, బండి లక్ష్మీపతి, మధు గౌడు ప్రేమ్ కుమార్, డి,ఆంజనేయులు, డి వెంకటస్వామి, చిన్నపాగ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,

## ప్రియదర్శిని జూరాల డ్యాం పై ఘోర రోడ్డు ప్రమాదం యువకుడు గల్లంతు

### - సందర్శకులపై దూసుకెళ్లిన కారు

### - జూరాల వద్ద విషాదం.. కొంపముంచిన సెల్ ఫోన్ డ్రైవింగ్



**ధరూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని లోని ప్రియదర్శిని జూరాల డ్యామ్ వద్ద ఆదివారం సాయంత్రం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన కారు ఒక బైకును ఢీకొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న యువకుడు గాలిలో ఎగిరి నేరుగా డ్యాం నీటిలో పడిపోయాడు ప్రమాద సమయంలో తమపై కారు దూసుకురావడంతో ఒక యువకుడు డ్యామ్ లో పడిపోయి యువకుడు గల్లంతయ్యాడు. మరో యువకుడు తీవ్రంగా గాయపడగా, ఇద్దరు యువకులు మాత్రం ప్రమాదం నుంచి తప్పించుకోగలిగారు. వివరాల్లోకి వెళితే, మానవపాడు మండలం బూడిదపాడు గ్రామానికి చెందిన మహేష్ (21), జానకిరాములు, ఇంకా ఇద్దరు స్నేహితులు కలిసి జూరాల డ్యామ్ సందర్శనకు వచ్చారు. ఆదివారం సాయంత్రం సుమారు 6:20 గంటల సమయంలో వారు డ్యామ్ బ్రిడ్జిపై నుంచి గద్వాల వైపు వెళ్తుండగా, కర్ణాటకకు చెందిన ఓ వ్యక్తి డ్రైవింగ్ చేస్తూ కారు అజాగ్రత్తగా, సెల్ఫోన్ చూస్తూ మోటారు సైకిళ్లను ఢీ కొట్టింది. ప్రమాదం నుంచి తప్పించుకునే ప్రయత్నంలో మహేష్ డ్యామ్లో పడిపోయి గల్లంతయ్యాడు. జానకిరాములు తీవ్రంగా గాయపడ్డాడు. మిగతా ఇద్దరు యువకులు దూరంగా ఉండడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. గాయపడిన యువకుడిని హుటాహుటిన హైదరాబాద్కు తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో యువకుడు నదిలో కొట్టుకుపోయాడు ప్రమాదం జరిగిన వెంటనే యువకుడి కోసం రిస్క్యూ బృందాలు గాలింపు చర్యలు ప్రారంభించారు. సోమవారం ఉదయం కూడా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి - డీఎస్పీ నల్లపు లింగయ్య




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** డీఎస్పీ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 05 మంది ఫిర్యాదులను డీఎస్పీ నల్లపు లింగయ్యపరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి వెంటనే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫైర్ నమోదు చేయాలని తదుపరి కేసు విచారించి పరిష్కరించాలని తెలిపారు. భూ తగదాలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే తప్పకుండా రసీదు, ఎఫ్ ఐ ఆర్ కాఫీ ఇవ్వాలని పోలీసు అధికారులకు తెలిపారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ తెలిపారు

## 26న జరిగే చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

### - సీఐటీయు నాయకుల పిలుపు




**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్‌ను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ, 26 న జరిగే సీడీఎంఏ కార్యాలయ ముట్టడికై మున్సిపల్ కార్మికుల అధిక సంఖ్యలో హాజరుకావాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ అనుబంధం)జిల్లా అధ్యక్షుడు ఘట్టన్న కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటిలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 26న అనగా శనివారం నాడు హైదరాబాదులో సీడీఎంఏ కార్యాలయ ముట్టడికై తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపునిచ్చిందని, జిల్లాలోని మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన కష్టానికి వేతనాలు సక్రమంగా రాక, ఉద్యోగ భద్రత లేక,వేతనాలు పెంచకుండా మున్సిపల్ కార్మికులతో ప్రభుత్వాలు వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాయని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించాలని సుప్రీంకోర్టు సూచించిన, ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా మునిసిపాలిటిలలో ప్రజలకు సేవలు అందిస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించడం లేదని విమర్శించారు. జిల్లాలో కార్మికులకు సంబంధించిన పీఎఫ్ నగదు ఆరు నెలల నుండి కార్మికుల ఖాతాలో సక్రమంగా జమ కావడం లేదని, దీనివల్ల కార్మికులు తమ అవసరాల కోసం %ఖాఖీ% వినియోగించుకుందామంటే అధికారులు అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. అధికార యంత్రాంగం చేసే బాధ్యతరాహిత్యమైన పనులకు కార్మికులు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు సంబంధించిన %జూ×% కూడా సక్రమంగా అమలు కావడం లేదని, కార్మికులు రోగాల బారిన పడితే,తమ సొంత డబ్బులతో ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం స్పందించి ఈఎస్ఐ పీఎఫ్ లు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మరణించిన కార్మికులకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికుల చేస్తున్న పోరాటాలకు సీఐటీయు అండగా ఉంటుందని,26 న హైదరాబాద్ లో జరిగే ముట్టడి కార్యక్రమానికి జిల్లాలోని ప్రతి మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశాజిల్లా కోశాధికారి మహేష్ కుమార్ ఉపాధ్యక్షులు సంజీవరాజు, ఆనంద్ సహాయ కార్యదర్శులు రాకేష్, రాజు, మధు, గద్వాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ,రవి సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య భూములతో తెలుగు రాష్ట్రాలు దేవాలయ భూముల రక్షణకు ప్రభుత్వం చొరవ చూపాలి

### - కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువిర్ యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రాములవారి భూముల రక్షణకు రెండు తెలుగు ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు ఆయన మాట్లాడుతూ రాముడి పేరుపై ఉన్నభూముల రక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ,ప్రస్తుతం రాములవారి గోశాల ప్రహరీ గోడ నిర్మాణానికి అడ్డంకులు తొలగించాలని, గోశాల నిర్మాణాన్ని అడ్డుకుంటున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు ముఖ్యంగా 2018 నుంచి దేవాలయానికి చెల్లించాల్సిన కౌలు (డ్యామేజింగ్ చార్జెస్) వెంటనే చెల్లించాలన్నారు పురుషోత్తపట్నం లోని రామయ్య భూములపై పూర్తి హక్కులు భద్రాద్రి దేవస్థానం కే చెందుతాయని ఇందుకు పాలకులు రాజకీయాలకు అతీతంగా స్పందించి, దేవాలయ భూములు కాపాడాలని సూచించింది. ఏది ఏమైనప్పటికీ భద్రాద్రి రాముల వారి అంగుళం భూమి కూడా వదులుకోవడానికి విలు లేదన్నారు దేవాలయం చుట్టూ ఫెన్సింగ్ వేసి, కబ్జాదారుల నుంచి దేవాలయ భూములకు రక్షణ కల్పించాలని తెలుగు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు భద్రాద్రి రామాలయం ఈవో పై దాడి జరిగి రోజులు గడుస్తున్నా కూడా పాలకులు పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేసింది.

ఆలయ అధికారులపై దాడులు చేయడం సరైన పద్ధతి కాదన్నారు ప్రస్తుతం తెలంగాణలో ఉన్న నారాయణపేట జిల్లాలోని ఒక్క ఉట్కూర్ మండలంలో దంతనపల్లి గ్రామ శివారులోనే దాదాపు 7 ఎకరాల భూమి ఈ విధంగా మిగిలిపోయాయి. నారాయణపేట మండలంలోని అంతవార్, అయ్యవారిపల్లి దౌల్తాబాద్ మండలంలోని అంగడి రైచూర్ నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆవంచ, కొండనాగుల మహబూబ్‌నగర్ జిల్లాలో వేపూరు చిన్నదర్పల్లి, వనపర్తి జిల్లాలోని రామన్పాడు తదితర గ్రామాలలో హంపి వీరుపాక్ష విద్యారణ్య స్వామి పీఠం యొక్క భూములు విస్తరించబడి ఉన్నాయి. ఇట్టి భూములపై. సెక్యులర్ గవర్నమెంట్ పేరిట కాంగ్రెస్ పార్టీ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ద్వారా హిందూ భక్తుల ద్వారా వస్తూ ఉన్న డబ్బులను ఇలాంటి పీఠల ఆధ్వర్యంలో ఉన్న చిన్న చిన్న దేవాలయాలను వవాటి నిర్వహణను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పైగా హంపి పీఠం భూముల అక్రమ కబ్జాల గురించి అసలే పట్టించుకోకపోవడం వల్ల కోట్లాది రూపాయల విలువ కలిగిన పై మత మందిరాల మఠం యొక్క భూములపై భూ కబ్జాదారుల కన్ను పడి రాజకీయ నాయకుల సహకారంతో కొందరు చేత్తులో అన్యాక్రాంతమయ్యే ప్రమాదం ఏర్పడింది ఈ విషయమై జిల్లా అధికారులు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

## జామ్ జామ్ కలెక్షన్‌ను ప్రారంభించిన గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ సమీపంలో నందు జామ్ జామ్ కలెక్షన్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి హాజరయ్యారు. జామ్ జామ్ కలెక్షన్ షాప్ ను ఎమ్మెల్యే సతీమణి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగినది. షాప్ యజమాని ఎమ్మెల్యే సతీమణి కి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ మురళి లక్ష్మీ మురళి, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు గోవింద్ కురుమన్న, ధర్మ నాయుడు రామాంజనేయులు నాగేంద్ర యాదవ్, వీరేష్, ఫయాజ్, బాలాజీ ఎం.కె ప్రవీణ్, మొహిద్దీన్ షాషా, రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై దశల వారి పోరాటం - యూపీఎస్సీ




**పాలమూరు మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం దశలవారి పోరాటం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు తెలిపారు. సోమవారం టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయ సమస్యలపై రూపొందించిన కరపత్రాలను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు కె.రవికుమార్, ఎన్.వెంకటేష్, పి.రవీందర్ గౌడ్, కె.ప్రభాకర్, మహమూద్, నవీన్‌లు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తుందని, పిఆర్సి నివేదిక వెలువరించటం లేదని, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ ప్రకటించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు.అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, 5571 హెచ్ఎం పోస్టులు ప్రకటించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలని, జీవో నెంబర్ 25 ను సవరించాలని ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు, 40 మంది పిల్లలు దాటితే 5 మంది టీచర్లు నియమించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, పెండింగ్లో ఉన్న 5 డిఏలు ఇవ్వాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయురంగ సమస్యలపై ఆగస్టు 1న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించున్నామని, లేదంటే ఆగస్టులో చలో హైదరాబాద్ నిర్వహించనున్నామన్నారు.

## అదనపు కట్నం వేధింపులపై కేసు నమోదు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** అదనపు కట్నం తీసుకురావాలని వేధించినందుకు 5గురుపై కేసు నమోదు అయిన సంఘటన మండల పరిధిలోని నాగమ్మగడ్డ తండాలో చోటుచేసుకుంది.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా,దౌలపూర్ మండలం,కిష్టంపల్లితండాకు చెందిన కేతావత్ మమత (26)కు మండల పరిధిలోని నాగమ్మగడ్డ తాండకు చెందిన సభావత్ రాజేష్ తో 4సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.కొన్ని రోజులు కాపురం సజావుగా సాగింది.గత కొంతకాలంగా మమత భర్త రాజేష్,అత్త దానమ్మ,బావ మున్యానాయక్, మరిది రవినాయక్, ఆడపడుచు శంకరమ్మలు 5లక్షలు అదనపు కట్నం తీసుకురావాలని మానసికంగా శారీరకంగా వేధించి గత నెల10వ, తేదీన మమతను ఇంటి నుంచి పంపించారు. సోమవారం మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు 5గురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## అశోక్ గౌడు పార్థివదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ నందు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు వాళ్ళ బావ అశోక్ గౌడు అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది. ఎమ్మెల్యే వెంటనే జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడు, మాజీ కౌన్సిలర్ నరహరి గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు నాయకులు కురుమన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మూడు జిల్లాలకు ప్రత్యేక నిధులు మంజూరు పట్ల హర్షం

### - మక్తల్ మండల బిజెపి కన్వీనర్ ఖానాపూర్ సురేష్ కుమార్



**మక్తల్ మేజర్‌న్యూస్:** మూడోసారి దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ప్రధాన ఆలోచనతో 202122వ సంవత్సరంలో నిర్వహించిన దేశవ్యాప్త సర్వే నిర్వహించింది. అందులో భాగంగా వర్షపాతం అధికంగా ఉన్న జిల్లాలుగా.దేశంలో 12 రాష్ట్రాలను ఎంపిక చేయడం జరిగింది.అందులో తెలంగాణకు చెందిన మూడు జిల్లాలను ఎంపిక చేయటం చేత వెనుకబడిన రైతులకు మేలు చేసే విధంగా ఉంది కాబట్టి అందులో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాగా ఉన్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మహబూబునగర్.ను నారాయణపేట, నాగర్‌కర్నూల్‌ను ఎంపిక చేయడం చాలా సంతోషకరమని. వీటికి కరువు నివారణ నిమిత్తం 15వ ఆర్థిక సంఘం సూచన మేరకు జాతీయ నిర్వహణ విపత్తు నిధి కేంద్రం 100 కోట్లను కేటాయించడం శుభ పరిణామం ఏవైతే జిల్లాలో ఎంపిక చేయబడ్డాయో ఆ జిల్లాల్లో వ్యవసాయ ఉత్పత్తి బలోపేతం చేయడానికి పర్యావరణ మద్దతుగా అదేవిధంగా గ్రామీణ రైతు కుటుంబాల ఆదాయ భద్రతకు కేటాయించాలని నిర్ణయించడం జరిగింది అని మండల బిజెపి కన్వీనర్ ఖానాపూర్ సురేష్ కుమార్ అన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలి



**గుండుమాల్ మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి కోరిన కొమ్మూర్ గ్రామ యువకులు వచ్చే ఎన్నికలలో యువతకే ప్రాధాన్యత ఇవ్వాలని సియం రేవంత్ రెడ్డిని కొమ్మూర్ యువకులు కోరారు సోమవారం వారు సియం ను కలిసి యువతకే ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని కోరారు అనంతరం గ్రామంలో చాలా కాలంగా ఉన్న సమస్యలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కొమ్మూర్ గ్రామం నుండి మల్లపురం వద్ద (కోయిలకొండ మండలం) బిటి రోడ్డు వాగులో బ్రిడ్జ్ నిర్మాణం గ్రామంలో నూతన హై స్కూల్ బిల్డింగ్ కొమ్మూర్ గ్రామానికి కొత్త పోస్ట్‌ఆఫీస్ మంజూరు చెయ్యాలని కోరగా సానుకూలంగా స్పందిస్తూ ఈ పనులను త్వరగా పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఖాదర్ పాషా బాల్ రాజ్ గౌడ్ రాజు గౌడ్ బంటు వెంకట్రాములు రమేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కమ్యూనిస్టు యోధుడు విఎస్ అచ్యుతానందన్ మృతికి సిపిఎం సంతాపం




**పాలమూరు మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం సీనియర్ నేత కేరళ మాజీ ముఖ్యమంత్రి వివెస్ అచ్యుతానందన్ (102) మృతికి ఆ పార్టీ నేతలు సంతాపం ప్రకటించారు. సోమవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో వివెస్ అచ్చితానందన్ చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్, జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్ ఇతర నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు అనంతరం కిల్లె గోపాల్ మాట్లాడుతూ 1923 అక్టోబర్ 20 కేరళ రాష్ట్రంలో వ్యవసాయ కార్మిక కుటుంబంలో జన్మించిన వి. ఎస్.అచ్యుతానందన్ పార్టీలో అంచలంచలుగా ఎదుగారని, కేరళ రాష్ట్ర కార్యదర్శిగా, 2006 నుండి 2011 వరకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించాదన్నారు.ఆయన మృతి భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి కేరళ రాష్ట్ర పార్టీకి తీరని లోటు అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో 102 సంవత్సరాలు జీవించడం అంటే కమ్యూనిస్టులకే సాధ్యమవుతుందని అచ్యుతానందన్ అందుకు నిదర్శనం అన్నారు. నేడు కేంద్ర బిజెపి ప్రభుత్వంలో 1971ఎమర్జెన్సీ తలపించే అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని, కమ్యూనిస్టులు, సిపిఎం కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడడి నప్పుడే అచ్యుతానందన్‌కి నిజమైన నివాళులర్పించిన వారం అవుతామన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, రాజ్ కుమార్, నాయకులు భరత్, సురేష్, బుర్రి భాస్కర్, అంజి, రమేష్, నందు, శివ, మనికంట, హేమలత, లక్ష్మణ్, రవి పాల్గొన్నారు.

## బిట్లి కృష్ణయ్య మృతి దేహానికి నివాళు లర్పించిన మాజీ సర్పంచ్ హనుమాన్ రావు



**మదనాపురం మేజర్‌న్యూస్:** మదనాపురం మండల పరిధిలోని నరసింగాపురం గ్రామానికి చెందిన రైతు బిట్లి కృష్ణయ్య అనారోగ్యంతో నిన్న మధ్యాహ్నం మరణించిన విషయం తెలుసుకొని రైతు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ హనుమాన్ రావు రాష్ట్రం లోని 56 సంవత్సరాల లోపు రైతులందరికి గత ఆగష్టు లో రైతు భీమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రీమియం కట్టడం జరిగింది. అందులో భాగంగా నామినిగా ఉన్న కృష్ణయ్య భార్య మనెమ్మకు తొందరలోనే భీమా డబ్బులు అందుతాయని కృష్ణయ్య కుటుంబాన్ని కి మనోధైర్యాన్ని ఇచ్చిన మాజీ సర్పంచ్హనుమాన్ రావు.ఈ కార్యక్రమం లో ఎర్ర నాగన్న, కొండన్న, దావిద్ ,రాజ్ కుమార్, కాశన్న, బాలిశ్వర్, మొయినుద్దిన్ ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోని పేదలకు ఇండ్లు

### - ఆర్.టి.ఐ చైర్మన్ కొంకి రమేష్



**గోపాలపేట మేజర్‌న్యూస్:** కాంగ్రెస్‌పార్టీ హాయంలో పేదలకు ఇండ్లు భూములు పంచిపెట్టిన చరిత్ర ఉన్నదని అప్పుడైనా ఇప్పుడైనా పేదల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ఆర్టిఐ చైర్మన్ కొంకి రమేష్ ప్రకటనలో తెలిపారు రాష్ట్రంలో దాదాపుగా 10 ఏళ్ల తర్వాత మళ్లీ ఇందిరమ్మ ఇండ్లు గ్రామాల్లో చూస్తున్నామని ఆయన అన్నారు టిఆర్ఎస్ హాయంలో కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేవలం కార్యకర్తలకే ఇచ్చారని తెలిపారు ఎస్సీ వర్గీకరణ కులగణన 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు పరుస్తూ అనుగారిన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పేద ప్రజలకు పంచుతూ నిజమైన ప్రజా పాలన కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందని వివరించారు

## ఆత్మకూరు మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్లకు సన్మానం



**అమరచింత, మేజర్ న్యూస్:** ఆత్మకూర్ మార్కెట్ యార్డ్ కమిటీ నూతనంగా ఎన్నుకోబడిన డైరెక్టర్లు టి. రవికాంత్, పోసిరి గారి విష్ణు, శ్యాం కుమార్ లకు సోమవారం అమరచింత మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయ ఆవరణలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్లు మాట్లాడుతూ రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖ, యువజన, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ లకు తమను ఆత్మకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా ఎంపిక చేసినందుకు అభినందనలు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరిస్తామని పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తోడ్పడుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేజీ. మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం. అరుణ్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్రకాశం, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు హనుమంతు నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ తౌఫిక్, ఎం ఎస్ యు ఐ. మండల అధ్యక్షుడు హరీష్ నాయక్, ఐ ఎన్ టి యు సి. మండల అధ్యక్షుడు ప్రభుదాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో మెడికల్ క్యాంప్



**పెద్దకొత్తపల్లి, (మేజర్ న్యూస్)** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థుల కోసం సోమవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట దాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 21 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించగా నలుగురికి సాధారణ జ్వరంగా నిర్ధారించారు. విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనారోగ్యానికి గురైన వెంబడే మీయొక్క టీచర్లకు సమాచారాన్ని అందించాలని అప్పుడే వారు మీకు పూర్తిస్థాయి వైద్యాన్ని అందించడానికి కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నారాయణస్వామి, ఎం ఎల్ హెచ్ పి జ్యోతి, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీనీ పరామర్శించిన జైపాల్ యాదవ్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** వంగూరు మండల మాజీ ఎంపీపీ మణెమ్మ అనారోగ్యంతో బాధ పడుతున్నది. సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సోమవారం కల్వకుర్తి పట్టణంలో నివాసం ఉంటున్న ఆమె ఇంటికి వెళ్లి మణెమ్మను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైపాల్ యాదవ్ 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు రాచోటి శ్రీశైలం, ఎడ్మ సత్యం, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, రాష్ట్ర సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ లచ్చిరామ్ నాయక్, శ్రీను గుప్తా తదితరులు ఉన్నారు.

## కళాకారులకు అన్నం కరువు

### - దాతలు ముందుకు వచ్చిన ఆలయంలో ఆకలి తీరదు

**మల్దకల్ మెజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని వెలసిన స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భజన కళాకారులకు అన్న0 కరువైంది శ్రావణమాసం వస్తున్న తరుణంలో ముందస్తుగా స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం ఏడు రోజులు సప్తాహ భజన కొనసాగుతాయి ఇదే తరుణంలో ఈ ఏడాది కూడా ఈనెల 19 శనివారం సప్తహ భజన కార్యక్రమం ప్రారంభమైనది. కానీ భజన చేయడానికి వచ్చిన కళాకారులకు మాత్రం మధ్యాహ్నం 12 నుండి రెండు గంటల వరకు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు అన్నదానం నిర్వహిస్తున్నారు. రెండు గంటల తర్వాత వచ్చే భజన కళాకారులకు భోజనాలు లేకపోవడంతో నిరాశ చెంది హొటల్లో సొంత డబ్బులతో టిఫిన్ చేసి వెళ్తున్నారు. నడిగడ్డలో తిమ్మప్ప ఆలయానికి మంచి పేరు ప్రఖ్యాతలు ఉండడంతో జిల్లాలోని అన్ని గ్రామాల నుండి భజన కళాకారులు వచ్చి భక్తి గీతాలు ఆలపించి వెళ్తున్నారు. కానీ ఆలయ అధికారులు మాత్రం వారికి ఒక్కపూట ఆకలి తీర్చడంలో విఫలమయ్యారు. ఇక్కడ జరిగే అన్నదానానికి దాతలు బరిగానే సహకరిస్తున్నారు. కానీ సిబ్బంది మాత్రం వారికి కూడా చెడ్డపేరు తెస్తున్నారు ప్రతీ రోజు ప్రతీ కళాకారునికి అన్నదానం ఏర్పాటు చేయాలని భజన కళాకారులు కోరుతున్నారు.

## బాల్యస్నేహితున్ని పరామర్శించి మృత్యురాలుకి నివాళులు అర్పించిన మాజీ మంత్రి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పాన్‌గల్ గ్రామానికి చెందిన కొత్త.ఆనంద రెడ్డి సతీమణి కీ"శే" కొత్త చంద్రకళ ఆదివారం రోజు రాత్రి స్వర్గస్తులైనారు. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం రోజు వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.మాజీ మంత్రి వెంట నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు



**అమరచింత, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు (ఏఐసీసీ), రాజ్యసభ ప్రత్యక్ష నాయకులు మల్లికార్జున్ ఖర్గే యొక్క జన్మదిన వేడుకలను అమరచింత మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి మల్లికార్జున్ ఖర్గే కు జన్మదిన శుభాకాంక్షలు కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం. అరుణ్ కుమార్, ఆత్మకూరు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్లు టి. రవికాంత్,పోసిరి గారి విష్ణు, శ్యాం కుమార్, మాజీ ఎంపిటిసిలు మహంకాల విష్ణు, తిరుమలేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్రకాశం, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హనుమంత్ నాయక్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ తౌఫిక్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యారెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు విజయ్, వీరేష్ గౌడ్, దేవరాజ్, తిరుపతి, మహమూద్, ఏబు,, శరత్, మహేష్ పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ వెంటనే అమలు చేయాలి

### -పింఛన్ ఇవ్వడమో సీఎం రాజీనామా చేయడమో హైదరాబాదులో తేల్చుకుందాం.

### -ఆగస్టు 13 డెడ్ లైన్ ఇచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక మంద కృష్ణ మాదిగ.





**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** 2024 సంవత్సరంలో ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు 6000 / వృద్ధులకు, నేతన్నలకు, ఒంటరి మహిళలకు గీత కార్మికులకు నెలకు 4000 రూపాయలు పెన్షన్ పెంచుతామన్న చెప్పి,అధికారంలో వచ్చి 20 నెలలు కావస్తున్న, పెన్షన్ పెంచలేదని, సీఎం రేవంత్ రెడ్డి నమ్మకద్రోహిగా నిలిచిపోతాడని, ఆగస్టు 13వరకు వికలాంగుల వృద్ధుల, ఒంటరి మహిళలకు, నేత కార్మికుల గీత కార్మికుల పెన్షన్ పెంచకపోతే రాజీనామా చేయాలని లేనియెడల ఎంఆర్పిఎస్ కార్యాచరణ ప్రకటించవలసి వస్తుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అల్టిమేట్ జారీ చేశారు. సోమవారము నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్లో వికలాంగుల వృద్ధులు, ఒంటరి మహిళలు,నేత కార్మికులు గీతా కార్మికుల హక్కుల కొరకై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వలనే చిన్నపిల్లలకు గుండె జబ్బులకు ఆరోగ్యశ్రీ కార్డు వృద్ధులకు పెన్షన్లు వికలాంగులకు పెన్షన్ మంజూరు అయినదని ఇప్పటికి కూడా నేను ఒక పేదవాడిగా పేదవారి బాధలు తెలిసిన వాడిగా మీ హక్కులను సాధించడానికి నేను సిద్ధంగా ఉన్నానని మీరు నాకు అండగా నిలిచి ఆగస్టు 13వ తేదీన హైదరాబాదులో జరిగే మహాసంగ్రామాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుండి వృద్ధులు వికలాంగులు గీతా కార్మికులు నేత కార్మికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు అధికార పార్టీలోకి ఇచ్చే ఉద్దేశం లేదు ప్రతిపక్షంలోని అడిగే ఉద్దేశం లేదు అందుకే మీ బిడ్డగా మీ అన్నగా మీ తమ్ముడిగా మీ కుటుంబంలో ఒక్కడిగా మీ కండగా ఉండి మీ హక్కును సాధించడానికి ఎవరినైనా ఎదిరిస్తానని మీ న్యాయమైన పోరాటానికి ప్రతి ఒక్కరు కలిసి రావాలని ఆగస్టు 13వ తారీకు వరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 2024లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ఇవ్వాలని మంజూరు చేస్తాడని ఆశిస్తున్నాం లేనియెడల తెలంగాణ ద్రోహియా మిగిలిపోయి రాజీనామా చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు వికలాంగులకు 6000 వృద్ధులకు 4000 నేత కార్మికులకు 6000 చొప్పున ప్రతి ఒక్కరికి పెంచుతామన్న పింఛను పెంచి పెద్ద కొడుకు పెద్దన్నవై వారి మన్నన పొందుతావా లేదంటే గద్దె దిగుతావో నీవే తెలుసుకోవాలని ఆయన అల్టిమేట్ జారీ చేశారు. అధికార పార్టీతో ఉద్యమాలు చేయడానికి మాకు కొత్త కాదని రాజశేఖర్ రెడ్డి తో కొట్లాడి ఆరోగ్యశ్రీని అమలు చేయించిన ఘనత ఎమ్మార్పీఎస్ దేనని, 2014లో పార్టీలతో జింఖానా గ్రౌండ్లో మీటింగ్ పెట్టి వృద్ధులకు వికలాంగులకు 1000 రూపాయల పెన్షన్ చేపించానని, 2007 విశాఖపట్నంలో జరుగుతున్న సభలో వికలాంగులు తమ వద్దకు వచ్చి అన్నా ఎంతోమందికి ఎన్నో చేస్తున్నారు మా వికలాంగులకు కూడా పింఛన్ ఇప్పించాలని వాళ్లు అడగగా,రాజశేఖర్ రెడ్డి 2007లో 200 పింఛన్ చేశాడని అప్పటినుండి వికలాంగుల పోరాట సమితిని ఏర్పాటు చేశామని వికలాంగులతో మాకు 18 ఏళ్ల నుండి అనుబంధం ఉందని అన్నారు.జింఖానా గ్రౌండ్లో అన్ని పార్టీల నాయకులను పిలిపించి దాదాపు పదిలక్షల వికలాంగులతో సభను నిర్వహిస్తే సభకు వచ్చిన కేసీఆర్,చంద్రబాబు నాయుడు, వైసీపీ నేతలు కాంగ్రెస్ నాయకులు బిజెపి నాయకులు సభకు హాజరయ్యారని,చంద్రబాబు నాయుడు సమావేశంలో ముందుగా మాట్లాడుతూ అధికారంలోకి వస్తే వెయ్యి రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పాడని ఆయనతోపాటు వేదికపై ఉన్న బిజెపి టిఆర్ఎస్ వైసిపి,కాంగ్రెస్,సిపిఐ,సిపిఎం పార్టీల నాయకులు అధికారంలోకి కొస్తే మేము కూడా వెయ్యి రూపాయల పెన్షన్ ఇస్తామని ఒప్పుకున్నారని,2014 జూన్ 2న తెలంగాణ ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం వెయ్యి రూపాయల పెన్షన్ అమలు చేసినదని,దానికి కూడా ఎమ్మార్పీఎస్ ముఖ్య కారణమని చెప్పారు.తర్వాత 1500 ఆ తరువాత కూడా రెండు వేలకు పెంచి పెంచిన 2000 తీసుకుంటున్నారంటే దానికి కారణం ఎమ్మార్పీఎస్సీ అని ఆయన అన్నారు.మీరు మీ హక్కుల గురించి మీరు పోరాటం చేస్తుంటే మీ పోరాటంలో నేను ముందుంటానని మీరు అనుకున్నది సాధించాలంటే తప్పకుండా ఆగస్టు 13వ తేదీన హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో జరిగే వికలాంగుల భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామంలోని వృద్ధులు, ఒంటరి మహిళలు, వికలాంగులు నేత,గీత కార్మికులందరూ తమ సొంత ఖర్చులతో హైదరాబాద్ కి రావాలని రేవంత్ రెడ్డి పెన్షన్ పెంచామో, సీఎం పదవికి రాజీనామా చేయడమో తేల్చుకుందామని వారికి పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి జిల్లా నాయకులు,బిజెపి బిసి కార్పొరేషన్ చైర్మన్ అల్లోజీ, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి వివిధ గ్రామాల నుండి వచ్చిన వృద్ధులు,ఒంటరి మహిళలు,వికలాంగులు నేత,గీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామీణ ఓటర్లు చూపు బీజేపీ వైపు

### - స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండండి

### - గద్వాల జిల్లా స్థానిక ఎన్నికల కన్వీనర్ బలిగేర నల్లారెడ్డి



**మల్దకల్ మేజర్ న్యూస్:** మండల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బి. తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండలం ఎన్నికల కార్యాశాల జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా స్థానిక ఎన్నికల కన్వీనర్ నల్లారెడ్డి మాట్లాడుతూ బీజేపీ జాతీయ ఉప అధ్యక్షురాలు, పాలమూరు ఎంపీ డీకే అరుణ సహకారంతో జిల్లా మెజారిటీ ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ స్థానాలు గెలుపు తథ్యం అని అదేవిదంగా గ్రామాలలో ప్రతి బడ్జెట్ నేరుగా గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వ నిధులే అందులో భాగంగా కరోనా నుంచి ఉచిత బియ్యం నిరంతరంగా పంపిణీ చేస్తున్నది,రైతు వేదికలు ,పల్లె ప్రకృతివనం, వైకుంఠదామలు, టాయిలెట్స్, ఎరువు సబ్సిడీ, పీఎం విశ్వకర్మ, ముద్రలోన్స్, సిసి రోడ్లు వీధి బలుపులు అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు గర్భిణీలకు పౌష్టికాహారం కేంద్ర ప్రభుత్వమే అదేవిధంగా దేశ రక్షణలో కూడా మన దేశం చాలా సురక్షితంగా ఉన్నది మొన్న జరిగిన పహల్గాం దాడిలో కూడా చర్యకు ప్రతి చర్య పాకిస్తాన్లో వారి ప్రాంతాలలో నడిబొడ్డున బాంబులు పేల్చి వాళ్ళ స్థావరాలను మట్టి పెట్టిన ఘనత మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి దక్కుతుందని తెలిపారు అదే విధంగా ఆర్థికంగా దినదినాభివృద్ధి జరుగుతూ అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా 4 వ స్థానం నుండి నాలుగో స్థానానికి ఆర్థికంగా చాలా స్ట్రాంగ్ గా రోజు రోజుకి అభివృద్ధి చెందుతున్నది మన భారతదేశం అది కేవలం దేశాన్ని పాలిస్తున్న భారతీయ జనతా పార్టీకే ఈ అవకాశం దక్కుతున్నది తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం పదేళ్లు పాలించి అదిగో ఇదిగో అని ఏదో మాయ మాటలు చెప్పి తన పది సంవత్సరాల కాలాన్ని పూర్తి చేసుకున్నది తప్ప రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించలేదు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు 160 అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా ప్రజలకు నెరవేర్చలేదు అదేవిదంగా బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్యనాయకులు లిక్కర్, కాళేశ్వరం, టేలిపోన్ ట్యాంపరింగ్, మరియు చాలా కుంభం కోణాలు, కుటుంబ గొడవలు తో రాష్టాన్ని నాశనం చేశారు.కాబట్టి ఇప్పుడు కేవలం బీజేపీ పార్టీ మాత్రమే దేశం, రాష్ట్ర మరియు స్థానిక గ్రామాలలో ప్రతి ఆర్థిక సంక్షేమ పథకం కేంద్ర ప్రభుత్వానిదే కాబట్టి రాష్ట్ర ప్రజలందరూ కూడా రేపు రాబోయే స్థానిక ఎంపిటిసి జడ్పిటిసి, సర్పంచ్, వార్డ్ మెంబర్లను మీరు మన భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి మన గ్రామాలను చాలా సుభిక్షంగా దినదినాభివృద్ధి పరంగా మన గ్రామాలను అభివృద్ధి వైపు నడిపించుకుందామని సమావేశం సందర్భంగా ప్రజలకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్నికల మండల ఇన్చార్జి జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఏవి రెడ్డప్ప, మధ్య సర్పంచ్ దామా నాగరాజు, దోమ వెంకటేష్, వాసు రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, సాయినాథ్ రెడ్డి, రాజశేఖర్, రఘు, కిషోర్, ఈరన్న గౌడ్, గోకారి, నరసింహులు, శివ ప్రసాద్, విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**గుండుమాల్ మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు మంగళవారం నాడు మండల కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని కాంగ్రెస్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంకుం రెడ్డి విక్రమ్ రెడ్డి తెలిపారు మంగళవారం ఉదయం 10 గంటలకు పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులకు తెలియజేయాలని అన్నారు

## భూములు కోల్పోయే రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం దామరగిద్ద మండల పరిధిలోని మల్రెడ్డిపల్లి గ్రామంలో మక్తల్ ,నారాయణపేట ,కొడంగల్ ఎత్తిపోతల క్రింద భూములు కోల్పోతున్న రైతులతో కలిసి ప్లే కార్డులతో నిరసన తెలిపారు .అనంతరం వారు మాట్లాడుతూ భూముల బేసిక్ ధరను నిర్ణయించుటకు కమిషన్ ఏర్పాటు చేయాలని బేసిక్ ధరకు 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ ప్రాంతంలో భూముల ధరలు ఎకరా 30 లక్షల నుండి 50 లక్షల వరకు ఉన్నాయని ప్రభుత్వం 14 లక్షల రూపాయల చొప్పున ఇవ్వడం అన్యాయం అని అధికారులు రైతులతో చర్చించి వారికి న్యాయం చేసిన తరువాత భూములు సేకరించాలని అన్నారు. వెంటనే బలవంతపు భూసేకరనను ఆపాలని డిమాండ్ చేసారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, మనోహర్ మహేష్ శివశంకర్ రైతులు ఉసేనప్ప సాయిలు పెంటప్ప రాములు, హన్మంతు, రవి, సావిత్రమ్మ శివలింగమ్మ తదితరులు పాల్గొన్నారు

## అతిథి అధ్యాపక పోస్టుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** యన్. టి .ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, అటానమస్, మహబూబ్‌నగర్‌లో 2025–26 విద్యా సంవత్సరానికి గాను, ఇంగ్లీష్, హిందీ, సంస్కృతం, అరబిక్ , తెలుగు, కామర్స్, కంప్యూటర్స్ సైన్స్ %డ% అప్లికేషన్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, జువాలాజీ, అప్లైడ్ న్యూట్రిషన్, బయోటెక్నాలజీ, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, ఎకనామిక్స్ ఉర్దూ మీడియం, పొలిటికల్ సైన్స్ ఉర్దూ మీడియం సబ్జెక్టులలో అతిథి అధ్యాపకుల(గెస్ట్ ఫ్యాకల్టీ) కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. అభ్యర్థులు పీజీ (పోస్ట్ గ్రాడ్యుయేషన్) లో సంబంధిత సబ్జెక్టులో 55% శాతం మార్కులు , ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50% శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలి. నెట్, స్లెట్, సెట్, పి.హెచ్.డి ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది. పై సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకునేవారు, అన్ని సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో 23-07-2025 సాయంత్రం మూడు గంటల లోపు యన్. టి. ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్, మహబూబ్‌నగర్ ఆఫీస్ లో దరఖాస్తు చేసుకోవాలి . దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో, 24-07-2025 గురువారం నాడు ఉదయం 10:00 గంటలకు ఎన్. టి. ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,అటానమస్, మహబూబ్‌నగర్ లో ఇంటర్వ్యూ (మౌఖిక పరీక్ష డేమో) కు హాజరు కావాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేసారు.

## ఘనంగా ఖర్గే జన్మదిన వేడుకలు



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** మండలంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఖర్గే జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు డి విగ్నేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సూర్యప్రకాశ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొక్కు లింగం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఖర్గే కర్ణాటకలోని యాదగిరి జిల్లా గుర్మిట్కల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా మల్లికార్జున ఖర్గే విజయం సాధించారని మరోసారి చిత్తాపూర్ అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారని రెండు పర్యాయాలు గుల్బర్గా నియోజకవర్గం నుంచి లోక్ సభ సభ్యుడిగా ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ నాయకులు యం మోహన్ రెడ్డి, కెపి శివరామరాజు, వై నారాయణ రెడ్డి, కే గోవిందప్ప, చందాపురం రవి, మల్లెపల్లి అశోక్, టప్ప యజ్ఞ దత్తు, మండల మైనార్టీ అధ్యక్షుడు జమాల్, నాసిర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు

# వనపర్తి మున్సిపాల్టీ 15 వార్డులో పర్యటించిన బిఆర్ఎస్ నాయకులు

### - బిఆర్ఎస్ శ్రేణులకు అపూర్వ స్వాగతం పలికిన వార్డు ప్రజలు





**వనపర్తిటౌన్ మేజర్‌న్యూస్:** మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు సోమవారం రోజు 15వార్డులో మారెమ్మ కుంట, మొల్లగేరి, కమాన్, బ్రాహ్మణ వీధిలో పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ బండారు. కృష్ణ ఆధ్వర్యములో బి.ఆర్.ఎస్ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు 20 ఏండ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న రమేష్ గౌడ్,బండారి.కృష్ణ అనునిత్యం మా మధ్యలో ఉండి వార్డులో మంచినీటి సరఫరా,డ్రైనేజీలు,సి.సి.రోడ్లు, విద్యుత్తు సరఫరా వంటి మౌలికవసతులు కల్పించారని వయోవృద్ధులకు పింఛన్లు,రేషన్ కార్డులు ఇప్పించారని మళ్లీ బి.ఆర్.ఎస్ పార్టీని గెలిపిస్తామని కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలతో ముఖం చాటేశారని రాబోవు ఎన్నికలో బుద్ధిచెబుతామని అన్నారు వార్డులో ఉన్న పురాతన మారెమ్మ దేవరగుడి పునరుద్ధరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాట్లాడుతూ అజాత శత్రువు,అందరివాడు పలుస. రమేష్ గౌడ్ ఆయన అనుచరుడు బండారు.కృష్ణ ఈ వార్డునుండి అప్రతిహతంగా విజయ దుందుభి మోగిస్తున్నారు ఇదే ఒరవడిని కొనసాగించి మరోసారి బి.ఆర్.ఎస్ జెండా ఎగురవేయాలని కోరారు. 420హామీలు, 6గ్యారంటీలు అమలు పరచడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. 42శాతం బి.సి రిజర్వేషన్ల కోసం ఆర్డినెన్సు తీసుకురావడం హాస్యాస్పదం అని మరోసారి బి.సి లను మోసం చేయడానికే అని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లకోసం వచ్చినపుడు తులం బంగారం,మహిళకు 2500, వృద్ధులకు 4వేల ఆసరా పింఛన్లు,దివ్యాంగులకు 6వేల పింఛన్లు,కె.సి.ఆర్ కిట్లు, 2లక్షల ఉద్యోగాలు, రైతుకూలీలకు రైతు భరోసా ఏమైనాయని నిలదీయాలని పిలుపునిచ్చారు. వనపర్తి పట్టణం సమగ్ర అభివృద్ధి కావాలంటే నిరంజన్ రెడ్డి గెలవాలని, మున్సిపల్ ఎన్నికలలో బి.ఆర్.ఎస్ గెలవాలని ప్రజలు కోరుకుంటున్నారని గట్టు యాదవ్,నందిమల్ల.అశోక్ అన్నారు ఈ కార్యక్రమములో పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం. పరంజ్యోతి, నాగన్న యాదవ్,ఉంగ్లం తిరుమల్,గులాం ఖాదర్ ఖాన్,స్టార్ రహీమ్,ఇమ్రాన్,నందిమల్ల రమేష్, గౌన్ల. బాలయ్య,మురళీ సాగర్, జానం పేటశ్రీను, డాక్టర్.డ్యానియల్, ఏ.కె.పాషా, నందిమల్ల. సుబ్బు, మునికుమార్, మందరాము, అనపటి.రాము, ఎం.డి.మహబూబ్, బాలరాజు, ఖాదర్, వార్డు నాయకులు మున్నూరు. సురేందర్, ముంత.మన్యం, అభిషేక్, సూర్యకుమార్, ఇంతియాజ్, రవికుమార్, భరత్ కుమార్, రాంచందర్, మహేష్, ఇలియాస్, ఖాదర్, యాదగిరి, వినయ్ కుమార్, శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చిట్టెం తీరు మార్చుకోవాలి

### - 10 సంవత్సరాలలో చేయని అభివృద్ధి 18 నెలల్లో చేశాం

### - అభివృద్ధి గురించి అంబేద్కర్ చౌరస్తాలో చర్చకు సిద్ధం రండి

### - బిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండలం రాయికోడ్ గ్రామంలో ఆదివారం రోజు బిఆర్ఎస్ నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై, మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ అధ్యక్షతన పత్రికా సమావేశం నిర్వహించారు, బీసం చెన్నయ్య సాగర్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి అభివృద్ధి చేయకుండా పనిచేసే మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు అని. గత ప్రభుత్వంలో అధికారంలో ఉండి నర్వ మండలానికి మీరు చేసినటువంటి అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వం18 నెలల్లో మేము చేసిన అభివృద్ధి గురించి నర్వ అంబేద్కర్ చౌరస్తా దగ్గర చర్చ చేయడానికి తేది మీరు చెప్పండి, బహిరంగ చర్చ చేయడానికి రావాలని సవాల్ విసిరారు. మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సర్పంచ్ అయిన రోజు మీరు మెకానిక్ షెడ్ లో పనిచేసేవారు. మర్చిపోయారా అని ప్రశ్నించారు. నాడు సర్పంచ్ నుంచి నేడు మంత్రి స్థాయికి ఎదిగిన మచ్చలేని నాయకుడు డాక్టర్ వాకిటి శ్రీహరి. మీ తండ్రి చిట్టెం నర్సిరెడ్డి చనిపోయిన తర్వాత మిమ్మల్ని రాజకీయాల్లోకి తీసుకొచ్చిన కొందరు వ్యక్తుల్లో ముందున్న వ్యక్తి శ్రీహరి. ఒకరకంగా మీకు రాజకీయ బిక్ష పెట్టిందే వాకిటి శ్రీహరి అన్న అది మర్చిపోకండి అని అన్నారు. నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి బీఆర్ఎస్ అంతర్గత పొత్తును నిన్న రాయికోడు గ్రామంలో జరిగిన సమావేశం లో బిజెపి పార్టీ అధికార ప్రతినిధి లాగా, డీకే అరుణమ్మ ఏజెంట్ గా రామ్మోహన్ రెడ్డి మాట్లాడడం,వారి అనైతిక పొత్తును బహిరంగపరిచినట్లు అయింది అని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్వ మండలానికి మీరు చేసిన అభివృద్ధి సిసి రోడ్ల గురించి ఏ గ్రామంలో ఎన్ని సిసి రోడ్లు వేయించారు చూయిస్తారా, ఆనాడు మీరు రోడ్లు వేసి ఉంటే ఈరోజు గ్రామాల్లో మీరు వేసిన రోడ్లు ఎక్కడికి పోయాయి, రోడ్లు వేయకుండానే కమిషన్లు దండుకున్నారా అని అనుమానం వస్తుంది. గత 10 సంవత్సరాలలో నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ తీసుకురాని దుర్మార్గపు పరిపాలన మీద అయితే, నేడు ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్నది మంత్రి వాకిటి శ్రీహరి పరిపాలన, సభ్య సమాజం తలదించుకునే విధంగా మగతనం గురించి మాజీ ఎమ్మెల్యే సతీమణి మాట్లాడడం సిగ్గుమాలిన చర్యగా చూస్తున్నాం అని అన్నారు. గత పదేండ్లు కమిషన్లు దండుకున్న మీరు పని చేసే మంత్రి పై మాట్లాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు. మండల ఉపాధ్యక్షుడు శరణప్ప, ముఖ్య కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పైన, మంత్రి పైన మాట్లాడిన తీరు హాస్యాపదం, ఒక బలహీన వర్గాలకు చెందిన వాకిటి శ్రీహరికి మంత్రి పదవి వచ్చినందుకు జీర్ణించుకోలేక నోటికొచ్చినట్టు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలియజేశారు. అధికారం ఏ ఒక్కరి సొత్తు కాదని భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కు ద్వారా ప్రజానాయకుడు వాకిటి శ్రీహరి సర్పంచ్ నుంచి మంత్రి స్థాయి దాకా ఎదిగారు. మీరు రాచరికపు మాటలు ఇకపై మాట్లాడితే తీవ్రమైన చర్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోలీస్ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు %en%. కృష్ణారెడ్డి బోల్బండ వెంకటేష్, మండల నాయకులు మాదిరెడ్డి రవీందర్ రెడ్డి,రాజారెడ్డి,సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి, కల్వల జగదీశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్,జబ్బర్,నెట్టెంపాడు వెంకటయ్య,నరేశ్,లంకాల మహేశ్, నర్వ గ్రామ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి,వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారులి

## ఎంట్రీ ,ఎగ్జిట్ ఇక పై, నిఘా ఉండల్సిందే ఇక పై వరుస దొంగ తనలకు చెక్ - జడ్చర్ల సి ఐ నాగార్జున

### - మిడ్జిల్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ శివ నాగేశ్వర్ నాయుడు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం స్థానిక పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్‌పెక్టర్ అఫ్ పోలీస్ శివ నాగేశ్వర్ నాయుడు అధ్వర్యంలో సోమవారం సాయంత్రం వ్యాపార సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా వచ్చిన సి.ఐ నాగార్జున మాట్లాడుతూ వ్యాపారస్తులకు ఏమైనా ఇబ్బందులు,సమస్యలు అనుమానితులు కనిపించిన ఎస్.ఐ దృష్టికి తీసుకుపోవాలి ,పోలీసులు ఇచ్చే సూచనలు సలహాలను తీసుకోవాలి. ఈ మధ్య కాలంలో మిడ్జిల్ మండల కేంద్ర పరిధిలో వరుస దొంగతానాలు అవ్వడంతో ప్రజలు భయ బ్రాంతులతో ఉన్నారని ,పోలీస్ లు కేసులను చేదించడానికి విదులల్లో సి సి కెమెరాల నిఘా ఉండటం చాల అవసరం . వాద ప్రజలు దొంగల పట్ల జాగ్రత్తగా ఉండగలరని, దొంగలను గుర్తించడానికి టెక్నికల్ గా సులువైన పని. ప్రతి విదులల్లో ,కూడలి చౌరస్తాలో ,ఊరికి రావడం ,పోవడం,సిసి కేమేరాలల్లో రికార్డు కావడం చాల అవసరం .అప్పుడే దొంగలను ,రాత్రి వేళల్లో ,ఇసుక ,ఆ సంఘీక కార్యక్రమాలు జరగకుండా ఊరు భద్రతగా ఉంటుంది అని తెలిపారు. గ్రామం ఎల్లప్పుడు నిఘా వ్యవస్థలో ఉండేందుకు తమ వంతు సహాయంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళలు సేకరించి అయిదుగురు కమిటీగా ఏర్పడి విరాళల కోసం, తమ వంతు సాయం చేయగలరని పోలిస్ వ్యవస్థ మీకు ఎప్పుడూ తోడు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మిడ్జిల్ సబ్ ఇన్స్‌పెక్టర్ శివ నాగేశ్వర్ నాయుడు మాట్లాడుతూ.. నేర రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ,నేరాలను అరికట్టడంలో, నేరస్థులను త్వరగా పట్టుకోవటంలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తంగెళ్ల అల్వాల్ రెడ్డి ,బాల్ రెడ్డి ,గంజి కృష్ణ, జూలూరి యాదగిరి, గంజి శేఖర్ ,బాల్ కిషన్ ,కైలాష్ ,రవీంద్ర ,శ్రీనివాసులు గ్రామ పెద్దలు యువకులు పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

## 100 కోట్లు మంజూరు చేయించిన జేజమ్మకు కృతజ్ఞతలు

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకి కేంద్రం నుండి 100 కోట్ల మంజూరు చేయించిన జేజమ్మ, ఉమ్మడి జిల్లాకు కేంద్రం నుంచి రూ.100 కోట్లసాయం తీసుక రావడంలో కీలకపాత్ర పోషించిన మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు, తెలంగాణ ఎస్ ఎఫ్ సి చైర్పర్సన్ డీకే అరుణమ్మ అక్క కి అభినందనలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు %ణతీ%.బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి. కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీ కి మరియు డీకే అరుణమ్మ కి ప్రత్యేక కృతజ్ఞతలు. రైతు బిడ్డగా, రైతుల కష్టాలు తెలిసిన నాయకురాలిగా కేంద్ర ప్రభుత్వం నుంచి మన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు 100 కోట్ల రూపాయల భారీ సాయం చేయించిన జేజమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నారాయణపేట, మహబూబ్నగర్, నాగర్కర్నూల్ జిల్లా ప్రజలకు శుభవార్త చెప్పిన కేంద్ర ప్రభుత్వం దేశంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులున్న ప్రాంతాలపై ఇటివల కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సర్వే చేయించారు. రాష్ట్రంలోనే తీవ్ర వర్సాబావ జిల్లాలుగా దేశ వ్యాప్తంగా 12 జిల్లాలు గుర్తించారు, అందులో మన తెలంగాణ లోని నారాయణపేట జిల్లా ఉండడం గర్వించ దగ్గ విషయం అని అన్నారు. రాష్ట్రంలోనే తీవ్ర వర్షాభావ పరిస్థితులున్న జిల్లాలుగా మహబూబ్నగర్, నారాయణపేట, నాగర్కర్నూల్ ఈ మూడు జిల్లాలకు కలిపి 15వ ఆర్థిక సంఘం సూచనల మేరకు జాతీయ విపత్తు నిర్వహణ కింద రూ. 100 కోట్లు విడుదల చేస్తూ కేంద్ర ప్రభుత్వంనుంచి ఉత్తర్వులు రావడంలో ఎంపీ డీకే అరుణమ్మ కృషి మరువలేనిది అని తెలిపారు. ఈ రూ.100 కోట్లతో ఈమూడు జిల్లాల్లో వ్యవసాయ ఉత్పత్తి, పర్యావరణ మద్దతు, రైతుల ఆదాయ భద్రత కు వినియోగం, ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా ప్రజలు, రైతులందరి తరపున అరుణమ్మ అక్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఢిల్లీలో స్వామివివేకానంద సేవా బృందం బ్రోచర్ ఆవిష్కరణ



**కల్వకుర్తి మేజర్న్యూస్:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో గత 13సంగా చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాల పై ప్రత్యేక బ్రోచర్ ను సోమవారం తెలంగాణ బిజెపి రాష్ట్ర ఆధ్యక్షుడు రాంచం దర్ రావు, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతులమీదుగా ఢిల్లీలోని తెలంగాణ భవన్ లోని గురజాడ కాన్ఫరెన్స్ హాలులో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత శివ కుమార్ సేవా బృందం ఆధ్వర్యంలో చేస్తున్న సేవ కార్యక్రమాలు, శివ అగ్రి క్లినిక్ ద్వారా రైతులకు అందిస్తున్న సేవల పై వివరించినట్లు శివకుమార్ తెలిపారు, అనంతరం నాయకులు సేవబృందం సేవలను అభినందించినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాతి భరత్, రాష్ట్రపతి జాతీయ అవార్డు గ్రహీతలు జీవన్ కుమార్, జయ మారుతి, ఆభాష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## వేములలో ఘనంగా పోచమ్మ బోనాలు



**మిడ్జిల్ మేజర్న్యూస్:** మిడ్జిల్ మండల కేంద్రం వేముల గ్రామంలో సోమవారం గ్రామ పెద్దల సమక్షంలో రెండవ రోజు ఘనంగా పోచమ్మ బోనాల పండుగను బండ్లు,బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించుకొని పాడిపంటలను గ్రామంలో ఉన్న ప్రజలందరికీ , పాడిపశువులను చల్లగా , చూడాలని దీవెనలు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు ,యువకులు , ప్రజలు ,గ్రామ ఆడపడుచులు, బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంగళవారం ఈదమ్మ అమ్మవారికి బోనాల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## అచ్చంపేట ఏరియా ఆసుపత్రినీ అకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**- ఆగస్టు 6వ తేదీ నుండి ఏరియా ఆసుపత్రిలో 3వ మేఘా సర్జికల్ క్యాంప్**

**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రినీ సోమవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆకస్మికంగా తనిఖీచేస్తూ వార్డులో ఉన్నటువంటి రోగులను పరామర్శించారు రోగులకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న వేళ ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అదే విధంగా నియోజకవర్గంలోని ప్రజల విజ్ఞప్తి మేరకు ఆగస్టు 6వ తేదీ నుండి అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 3వ మేఘా సర్జికల్ క్యాంప్ నిర్వహిస్తామని ప్రకటించారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు 3వ మేఘా సర్జికల్ క్యాంప్ లో పాల్గొనే ప్రజలు ముందుగా తమ పేరు వివరాలను ఆసుపత్రిలో ఉండే డాక్టర్ మహేష్ 9553996060, నర్సింగ్ ఆఫీసర్ 8639971676 లకు ఫోన్ చేసి లేదా ఆసుపత్రిలో కలిసి వివరాలు అందజేయాలని సూచించారు ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రాజేందర్ ,లోక్య నాయక్, లచ్చు నాయక్, మల్లేష్ ఉన్నారు

## బోనాల పండుగ శుభాకాంక్షలతో విశ్వభారతి టెక్నో అండ్ ప్లే స్కూల్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలో విశ్వ భారతి టెక్నో అండ్ ప్లే స్కూల్ కరస్పాండెంట్ త్యాగరాజు ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎంతో గొప్పగా జరుపుకునే బోనాల పండుగను గద్వాలలో విశ్వభారతి టెక్నో అండ్ ప్లే స్కూల్ విద్యార్థులు బోనమెత్తి, పలువేశదారణలు వేసి, శివమెత్తి బహుశవాణి వినిపించారు. పోతురాజు వేషాదరణలో విద్యార్థినులు బోనమెత్తుకొని గద్వాల పట్టణంలో ఊరేగింపుతో అందర్నీ ఆకర్షించుకున్నారు. గద్వాల పట్టణ ప్రజలకు , రాష్ట్రప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## జీకే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు నోటు పుస్తకాలు అందించిన కోన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** చిన్న రాజమూర్ గ్రామంలో గద్మలి శ్రీనివాస్ . గ్రామంలో ఉన్న చదువుకునే విద్యార్థులందరూ చాలా చక్కగా చదువుకోవాలని చదువులో వెనుకబడిన విద్యార్థిని విద్యార్థులకు సాయంకాలం ట్యూషన్ ఏర్పాటు చేస్తే వారందరూ చాలా ఉన్నతంగా తయారవుతారని ఆలోచించి ఒక టీచర్ ను నియమించి ఉచిత ట్యూషన్ ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన ట్యూషన్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు మరియు పలకలు కావాలి అని జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ కు అడగగా వారు వెంటనే స్పందించి స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ఆదేశానుసారం ట్యూషన్కు వస్తున్న దాదాపు 50 మంది పిల్లలకు నోటు పుస్తకాలు పెన్నులు మరియు పలకలు అందించిన జికేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే. జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి ప్రజల పక్షాన నిలబడి నిరుపేదల కుటుంబాలకు అండగా ఉంటారని వారు అన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**మహబూబ్నగర్ మేజర్న్యూస్:** యన్.టి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాల, అటానమస్, మహబూబ్నగర్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను, ఇంగ్లీష్, హిందీ, సంస్కృతం, అరబిక్, తెలుగు, కామర్స్, కంప్యూటర్స్ సైన్స్ %ు% అప్లికేషన్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, జువాలాజీ, అప్లైడ్ న్యూట్రిషన్, బయోటెక్నాలజీ, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, ఎకనామిక్స్ ఉర్దూ మీడియం, పొలిటికల్ సైన్స్ ఉర్దూ మీడియం సబ్జెక్టులలో అతిథి అధ్యాపకుల(గెస్ట్ ఫ్యాకల్టీ) కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి.రాజేంద్ర ప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పీజీ (పోస్ట్ గ్రాడ్యుయేషన్)లో సంబంధిత సబ్జెక్టులో 55% శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50% శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలి. నెట్, స్లెట్, సెట్, పి.హెచ్.డి ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది. పైసబ్జెక్టులకు దరఖాస్తు చేసుకునేవారు, అన్ని సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో 23-07-2025 సాయంత్రం మూడు గంటలలోపు యన్.టి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్, మహబుబూనగర్ ఆఫీస్ లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో, 24-07-2025 గురువారం నాడు ఉదయం 10:00 గంటలకు ఎన్. టి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,అటానమస్, మహబుబూనగర్లో ఇంటర్వ్యూ (మౌఖిక పరీక్ష డేమో) కు హాజరు కావాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేసారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా :
పాన్గల్, పెబ్బేరు, ఖిల్లఘణపురం,
కొత్తకోట, వీపనగండ్ల, వనపర్తి క్రైమ్,
ఆత్మకూర్, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు
సంప్రదించాల్సిన నెంబరు
9948271112